18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 17 ఏప్రిల్ 2025 | పేజీలు 11


### కేసుల ఛేదింపులో రాష్ట్ర వ్యాప్తంగా

# సత్యసాయి జిల్లాకు రెండవ స్థానం



## ఎస్పీ వి రత్న

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో 26 ఏళ్ళ క్రితం జరిగిన బాలుడి హత్య కేసు నిందితుని పెళ్ళి పత్రిక ఆధారంగా ఛేదించిన సత్యసాయి జిల్లా పోలీసులు. రాష్ట్ర డిజిపి చేతులు మీదుగా అవార్డు అందుకున్న శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న బృందానికి డీజీపి ప్రశంసలు. ఇదే స్ఫూర్తితో జిల్లాను, పోలీస్ వ్యవస్థను అగ్రగామి గా ఉంచాలని సూచించిన రాష్ట్ర డీజీపి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ నేర పరిశోధన లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏబీసీడీ అవార్డులలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసు రాష్ట్రం లోనే రెండవ స్థానం కైవసం చేసుకుంది. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర తాలూకా

మిగతా 3లో

- ధనదాహంతో గత రెవెన్యూ అధికారులు
- కొత్తపేట, గుత్తి, కరిడికొండ రెవెన్యూలో వెలుగులోకి భూ ఆక్రమణలు
- రూ.కోట్లు విలువైన
- స్థలాలు కబ్జా

బినామీ పేర్లతో నకిలీ పత్రాలు..

మిగులు భూములు స్వాహా

**ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన రెవిన్యూ అధికారులే ధనదాహంతో అక్రమార్కులకు అండగా కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కావడానికి కీలక పాత్ర పోషించారు. రెవిన్యూ రికార్డులలో మిగులు భూములు కనిపిస్తే చాలు సంబంధిత రెవెన్యూ అధికారులే అప్పటి వైకాపా పాలకులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గుట్టు చప్పుడు కాకుండా రెవెన్యూ రికార్డు తారుమారు చేసి బినామీ పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి అధికారికంగా వెబ్ ల్యాండ్ నమోదు చేసిన ఘనులు అప్పటి తహశీల్దార్లు, ఆర్ఐలు విఆర్వోలు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలతో పాటు మిగులు భూములు కాజేశారు.**

ఈ భూ అక్రమణలో గతంలో విధులు నిర్వహించిన కొందరు వీఆర్వో లు రెవెన్యూ ఇన్స్ పెక్టర్ తహశీల్దార్ లక్షల్లో ముడుపులు అందుకొని అక్రమర్కులకు సహకారం అందించినట్లు బహిరంగంగా సమాచారం.

గుత్తి, మేజర్ న్యూస్

# ప్రభుత్వ స్థలాలు.. హాంఫట్..




పేజీ 2

### ఆహార సురక్షణ, ప్రమాణాల చట్టం

# 2006 పటిష్టంగా అమలు చేయాలి

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** కార్బైడ్ రహిత పండ్ల వినియోగంతో ప్రజారోగ్యాన్ని కాపాడదామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆహార సురక్షణ మరియు ప్రమాణాల చట్టం-2006 అమలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు, పండ్ల వర్తులకు తెలియజేయడమే ఏమనగా మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ పండ్లు క్యాల్షియం కార్బైడ్ మరియు ఇతర హానికర రసాయనాలతో కృత్తిమంగా పరిపక్వత చెంది వాటి వినియోగం వలన ప్రజలలో వివిధ ఆరోగ్యసమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. క్యాల్షియం కార్బైడ్ ఉపయోగించి ఎవరైనా పండ్ల వ్యాపారాలు కృత్రిమంగా మగ్గబెడుతున్నట్లు మరియు అమ్మకం చట్టరీత్యా శిక్షింపబడే నేరం అందుకు ఆరు నెలలు వరకు జైలు శిక్ష మరియు 1,00,000 రూపాయల వరకు జరిమానా విధించబడునన్నారు.



# సలామ్.. అక్రమాలకు 'గులామ్'

నల్లమాడ ప్రాంతంలో ఆకురౌడీ అవతారం

- కర్ణాటక మద్యం అక్రమ రవాణాలో హస్తం
- రెండు పర్యాయాలు సలామ్ అనుచరుల అరెస్ట్
- విలువైన చెరువు భూముల కబ్జా.. ప్రశ్నిస్తే దాడులు?
- ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పైసా వసూల్?
- అక్రమాలపై వార్తలు రాస్తే.. జిల్లాలో తిరగలేరని వార్నింగ్
- 'సూర్య' ప్రతినిధిని దూషిస్తూ సోషల్ మీడియాలో వీడియో రిలీజ్
- మాజీ మంత్రి, ఏపీయూడబ్ల్యూజే నేతల సమక్షంలోనే విలేకరిపై దాడికి యత్నం
- తనకు ప్రాణహాని ఉందంటూ విలేకరి ఫిర్యాదు
- పుట్టపర్తి పోలీసుల మౌనం
- నన్ను చంపేశాక చర్యలు తీసుకుంటారా? విలేకరి ఆవేదన

03

**అతడు.. ఓ ఆకు రౌడీ. అక్రమ వ్యాపారాల కేడీ. నల్లమాడ ప్రాంతం.. ఈ కేటుగాడి స్థావరం. టీడీపీ ఛోటా లీడర్ ముసుగులో.. మాజీ మంత్రి అండదండలతో అమాయకులపై 'జులుం' ప్రదర్శిస్తున్నాడు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతల పంచన చేరి.. పబ్బం గడుపుకునే 'ప్యాకేజీ' రింగ్ మాస్టర్. కర్ణాటక మద్యం అక్రమ రవాణాలో ఈ మాయల మరాఠీ హస్తం ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. రెండు పర్యాయాలు అతడి అనుచరులు కర్ణాటక మద్యాన్ని జిల్లాలోకి తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. విలువైన చెరువు భూముల కబ్జా.. ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులతో పైసా వసూల్.. ఈ కేటుగాడి బాగోతాలు. ఇటీవల మాజీ మంత్రి అక్రమాలపై వార్తలు రాసిన 'సూర్య' ప్రతినిధిని నోటికి వచ్చినట్లు దూషిస్తూ.. సోషల్ మీడియాలో ఓ వీడియోను రిలీజ్ చేశాడు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విలేకరిపై మరుసటి రోజే.. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించాడు. ముఖ్యంగా తన బాస్ ఆయిన మాజీ మంత్రి అక్రమాలకు గులామ్ గిరీ చేస్తూ... నల్లమాడ ప్రాంతంలో అసాంఘిక శక్తిగా మారిన స్ట్రీట్ రౌడీ "సలామ్' అరాచకాలపై 'మేజర్ న్యూస్' ప్రత్యేక కథనం...**

**(ఉమ్మడి అనంతపురం జిల్లా న్యూస్ నెట్ వర్క్, మేజర్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే... కొందరు తెలుగు దేశం పార్టీ నేతల అనుచరులు మాత్రం అక్రమ వసూళ్ళ, వ్యాపారాల్లో మునిగి తేలుతున్నారు.

### మాజీ మంత్రి నీ(జా)డలో... మద్యం వ్యాపారం.. కబ్జాలు!

శ్రీ సత్య సాయి జిల్లా నల్లమాడ మండల కేంద్రానికి చెందిన ద్వితీయ శ్రేణి టిడిపి నాయకుడు సలామ్ అక్రమాలు మితిమీరిపోతున్నాయని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక మద్యాన్ని అక్రమంగా జిల్లాలోకి తరలించి సలామ్ అనుచరులు నల్లమాడ మండల కేంద్రంలో అమ్మకాలు సాగిస్తున్నారన్నది ఇక్కడ బహిరంగ రహస్యం. తన ఇంటి వెనుక ఉన్న తోటనే రహస్య స్థావరంగా చేసుకుని అతడు తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. కర్ణాటక మద్యం తరలింపు మొదలు కొని.. చెరువు భూముల కబ్జా వరకు.. అతడు అక్రమార్జనకు తెరతీశాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల మాజీ మంత్రి అక్రమాలపై వార్తలు రాసిన 'సూర్య' ప్రతినిధిని బూతులు తిడుతూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పాత్రికేయుని అంతు చూస్తామని సలామ్ వార్నింగ్ ఇచ్చినా జిల్లా పోలీసులు మౌనం వహించడంపై పాత్రికేయుడు ఉద్దండం చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



## 22 వరకు పోషణ పక్వాడా

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని హిరేదహాల్ గ్రామంలో బుధవారం అంగన్వాడీ సెంటర్లో ఈ నెల 8వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు ప్రతిరోజు పోషణ పక్వాడ ప్రోగ్రాం జరుగనుందని సిడిపిఓ పద్మావతి వివరించారు. మొదటి 1000 రోజుల గర్భ దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట..పిల్లలలో పోషకా హార లోపం నివారణ వల్ల పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలిపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు నాగరత్న అంగన్వాడి టీచర్లు మంజుల ఏ ఎన్ ఎం పార్వతీ ఆశవర్కర్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ పక్వాడ వారోత్సవాలు



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు గ్రామం నందు అంగన్వాడి కేంద్రాలలో 2,3 సెంటర్లలో ఘనంగా పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి అధ్యక్షత వహించి యం ఏ యం మరియుఎస్ ఏ యం పిల్లలను గుర్తించి వయసుకు తగ్గ బరువు బరువుకు తగ్గ ఎత్తు ఉన్నారో లేదో గుర్తించి పిల్లలకు తగు జాగ్రత్త తీసుకోవాలని తల్లులకు మరియు గర్భిణీలకు బాలింతలకు సూచనలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం కు ఏ ఎన్ యం సుశీల, అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి కళావతి ఆశా వర్కర్ వన్నూరమ్మ పాల్గొన్నారు.

## సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలి

### హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. వీరాంజనేయులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలో ప్రజలకు ఇంటింటికి రేషన్ బియ్యం ఎండియు వాహనాల ద్వారా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ధర్మ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం వీరాంజనేయులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్ మండలం నెలగొండ గ్రామంలో పేద ప్రజలకు ఇంటింటికి రేషన్ బియ్యం ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేయాలని నవంబర్ 2024వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు మండల, జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యను పరిష్కారం చేస్తామని కూడా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. గుంతకల్లు మండలంలో పనిచేస్తున్న సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ సుబ్బలక్ష్మి రేషన్ బియ్యం సరఫరా చేసే విషయంలో తనిఖీలు చేయకుండా చర్యలు తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారు, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ ని సస్పెండ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు విన్నవించడం జరిగింది.ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించి ఇందుకు నిర్లక్ష్యం వహించినటువంటి గుంతకల్ మండలం సివిల్ సప్లై అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించడం జరిగింది






## చైన్ స్నాచింగ్ ముఠా అరెస్టు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలో చైన్ స్నాచింగ్ లకు పాల్పడిన దొంగలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. బుధవారం నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా 19 కేసులకు సంబంధించి రూ. 32.40 లక్షలు, మూడు ద్విచక్ర వాహనాలు, 39 తులాల బంగారును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నలుగురు ముఠా సభ్యులుగా ఏర్పడి వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను వెంబడించి చైన్ స్నాచింగ్ లకు పాల్పడేవారు అంటూ ఆయన తెలిపారు. ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. జిల్లాలో జరుగుతున్న చోరీలకు సంబంధించి నాలుగవ పట్టణ పోలీసులు, రూరల్ పోలీసులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వారి నేతృత్వంలో ప్రత్యేక నిఘా పెట్టి వీరిని అత్యంత చాకచక్యంగా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఒంటరిగా వెళ్లే మహిళలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు లాక్డ్ మానిటరింగ్ హౌస్ సిస్టం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈ కేసులో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరించిన వారికి ఆయన చేతులమీదుగా రివార్డుల అందించారు.





## ప్రభుత్వ స్థలాలు.. హాంఫట్..

▸▸ మొదటి పేజీ తరువాయి

**ప్రణాళిక ప్రకారం :** మండలంలోని కొత్తపేట గ్రామ రెవిన్యూలోని జాతీయ రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 457-ఏ మహిళ పేరిట 70 సెంట్లు భూమి కలదు. అమే మరణాంతరం కుటుంబీకులు పట్టించుకోకపోవడంతో సంబంధించిన రెవెన్యూ అన్ లైన్ లో మిగులు భూమి లో ఉన్న విషయం తెలుసుకున్న అప్పట్లో పనిచేసిన ఆర్ఐ, వీఆర్వో కలసి భూమి ని ప్రణాళిక ప్రకారం నకిలీ పత్రాలతో ఐదు మంది బినామీ పెర్లు సృష్టించి అప్పటి తహశీల్దార్ తో రెవెన్యూ వెబ్ ల్యాండ్ నమోదు చేసి తిరిగి అదే భూమిని వైకాపా నాయకులైన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టించారు ప్రస్తుతం భూమి విలువ రూ.కోటి పై చిలుక సదురు రెవిన్యూ సర్వే నెంబర్ 520 లో ఐదు ఎకరాల భూమి పత్రాలతో అప్పటి తహశీల్దార్ సంబందం లేని వ్యక్తుల పేరిట నమోదు చేశారు. అంతేకాకుండా కరిడికొండ రెవిన్యూ లో సూమారు రూ.కోటి పైగా విలువైన ప్రభుత్వం భూమిని వైకాపా ప్రజాప్రతినిది కలసి పట్టాలు సృష్టించి లక్షల్లో దండుకున్నారు. సదరు రెవెన్యూ సర్వే నెంబర్ 199-సి లో 2ఎకరాల భూమిని ఎటువంటి లేకున్నా గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పేరిట నమోదు చేశారు. ఇలా చేప్పుకుంటే మండలంలోని మిగులు భూములు ను కాజేశారు.

**పేరు పేదలది... స్థలాలు పెద్దలకు :** ఇళ్లు లేని పెద ప్రజలకు సెంటు స్థలం కోసం తహశీల్దార్ కార్యాలయం. పాలకులు చూట్టు కళ్లు అరిగేలా తిరిగిన కనుకరించని ఆధికారులు కోట్లకు పడగలేత్తిన వైకాపా అక్రమించుకున్న పట్టించుకోని ఆధికారులు. మండలంలోని కొత్తపేట రెవిన్యూ సర్వే నెంబర్ 431 లోని రైవిన్యూ ఆధికారులు సహకారంతో వైకాపా నాయకులు ఎకరా ప్రభుత్వ భూమికి పట్టాలు సృష్టించారు. జగనన్న కాలనీలో ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లు ఎటువంటి పట్టాలు అనుమతులు లేకున్న ఒక్కొక్కరు 15 సెంట్లు అక్రమించుకున్నారు. వాటితో గుత్తి రెవిన్యూ సర్వే నెంబర్ లోని 644కొట్లు విలవైన ప్రభుత్వ భూములు అక్రమించి విక్రయాలు చేస్తున్నారు. ఈ తతంగం రెవెన్యూ ఆధికారులు కనుసన్నల్లో జరుగుతున్న పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ స్థలం ప్రవేటు స్థలం తేడా లేకుండా భూముల అక్రమించుకుంటున్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకే మొదటి స్థానం

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

### ప్రజా దర్బారుకు ఫిర్యాదుల వెల్లువ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకే తొలి ప్రాధ్యాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. స్థానిక ఎంపీడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకి తమ సమస్యలు విన్నవించారు. ఎప్పటిలాగే రెవిన్యూ అంశాలకు సంబంధించిన సమస్యలనే ఎక్కువ మంది ఆర్జీల్లో ప్రస్తావించారు. తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధికి నేరుగా ఇబ్బందులు చెప్పుకొనే అవకాశం లభించటం పట్ల స్థానికులు కృతజ్ఞతలు చెప్పుకొన్నారు. ప్రజలు తనపై పెట్టుకొన్న నమ్మకానికి అనుగుణంగాన వారి సమస్యల పరిష్కానికి కృషి చేస్థానానికి ఆయన హామీనిచ్చారు. ఫిర్యాదుదారుల నుండి స్వీకరించిన ఆర్జీలను పరిశీలించిన ఆయన కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం లభించేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. మరికొన్నింటిని క్షేత్ర స్థాయిలో వాస్తవాలు పరిశీలించి నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ నాగేశ్వరరావు, తహశీల్దార్ నాగరాజు, ఎంపిడీవో శ్రీనివాసులు, టిడిపి కన్వీనర్ లాలేప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా నెంబర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## జాగ్రత్తలతోనే అగ్ని ప్రమాదాలు దూరం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సరైన జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవని ఉరవకొండ అగ్నిమాపక అధికారి ఏ భీమ లింగయ్య తెలిపారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీ లో బుధవారం మహిళలకు, ప్రజలకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏదో ఒకచోట అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. చిన్నపాటి తప్పిదాలు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా ఉంటుందని, చూస్తుండగానే ఆస్తులు బుగ్గి పాలు అవుతాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాస్ అగ్ని ప్రమాదాలు, ఎలక్ట్రిక్ అగ్నిప్రమాదాలు, గృహాల్లో జరిగే అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలను అగ్నిమాపక సిబ్బంది పలు విన్యాసాలు ప్రదర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. అగ్ని ప్రమాదాల యంత్రాలపై ఈనెల 20వ తేదీ వరకు ప్రజ లను చైతన్య పరిచే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు ఆజ్ఞమాపకాధికారి భీమ లింగయ్య తెలిపారు. వారోత్సవాల ప్రచార పత్రాలను మహిళలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కేసుల ఛేదింపులో రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయిజిల్లాకు రెండవ స్థానం

▸▸ మొదటి పేజీ తరువాయి

గుడిబండ మండలం దిన్నేహట్టి గ్రామంలో 1998 అక్టోబర్ 2న తిప్పే స్వామి తన భార్యపై ఉన్న అనుమానంతో ఆరు నెలల బాబు (శివలింగయ్య) ను గొంతు నలిమి హత్య చేశాడు. ఈమేరకు అప్పట్లో బాబు తల్లి గుడిబండ పోలీస్ స్టేషన్లో 1998 అక్టోబర్ 18న ఫిర్యాదు చేసింది. అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించ అప్పటి నుండి నిందితుని ఆచూకీ లబించలేదు వి.రత్న ఎస్పి ఎస్పి గా భాద్యతలు స్వీకరించిన డిజిపి గారి ఆదేశాల మేరకు జిల్లా లో పాత కేసులు గుర్తించి వాటిని చేదించాలని సంకల్పం తో జిల్లా లో ప్రతెక పరిశోదన టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగినది. గత సంవత్సరం నవంబర్ నెల లో జిల్లా ఎస్పి పోలీస్ పల్లె నిద్ర ను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు, ఈ క్రమంలో 1998లో మడకశిర మండలం దిన్నేహట్టి గ్రామంలో అప్పటి ఎస్సై ముని ప్రతాప్ మరియు సీఐ రాజకుమార్ నిద్రలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ 26 సంవత్సరాల కిందట బాలుడి హత్య కేసు గురించి పల్లె నిద్ర లో భాగంగా ప్రజలతో విచారించగా దీనికి సంబంధించిన కొంత సమాచారం లభించింది. దాని ద్వారా ఎస్పీ తో సంప్రదించి జిల్లా నుండి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైనది జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నాలుగు పోలీసు బృందాలు సాంకేతిక పరిజ్ఞానంతో 2024లో జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, ఒక పెళ్లి పత్రిక ఆధారంగా బాలుడి తండ్రి తిప్పే స్వామిని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మూడు నెలకు ఒకసారి నేర పరిశోధన విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబరచిన పోలీసులకు ఎ.బి.సి.డి. అవార్డును ప్రకటిస్తుంది. ఈ కేసులో శ్రీ సత్య సాయి




జిల్లా పోలీసులు 26 సంవత్సరాల తరువాత కేసు ఛేదించారు. ఈకేసులో ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా అందించే ఎ.బి. సి.డి. అవార్డుల్లో శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. కేసు దర్యాప్తులో సాహసం, నైపుణ్యాన్ని చూపిన శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ సబ్ డివిజన్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మడకశిర సర్కిల్ పోలీసుల కృషిని ప్రశంసిస్తూ, రూ.60,వేల నగదు అవార్డుతో పాటు రెండవ బహుమతిని జిల్లా ఎస్పీ కి ప్రదానం చేశారు. బుధవారం ఈ అవార్డును విజయవాడలోని డి.జి.పి కార్యాలయంలో రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా చేతులమీదుగా, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్, సీఐడీ అడిషనల్ డి.జి.పి. శ్రీ రవిశంకర్, లా అండ్ ఆర్డర్ ఐ.జి. శ్రీ మధుసూదన్ రెడ్డి, సమక్షంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ తో పాటు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, మడకశిర రూరల్ సీఐ రాజకుమార్, ఎస్సై ముని ప్రతాప్, సిబ్బందికి అవార్డుతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లా పోలీసు వ్యవస్థను ముందుకు తీసుకుపోవాలని సూచించారు.

**ఈ కేసు ఛేదించడంలో ప్రత్యేక ప్రతిభను కనబరిచిన టీంను రాష్ట్ర డిజిపి అభినందించారు.**

**టీం మెంబెర్స్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ ,డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ రాజ్ కుమార్, ఎస్సై ముని ప్రతాప్, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, మల్లికార్జున, మహమ్మద్ రఫీ, పాతన్న, మంజునాథ్, నరేష్, చంద్రశేఖర్, కుమార్ లను బిజెపి గారు అభినందించారు.

# సలామ్.. అక్రమాలకు 'గులామ్'

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 'పచ్చ' చొక్కాల మాటున 'అరాచకం' రాజ్యమేలుతోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. టిడిపి నాయకుడు సలామ్ చిల్లకూర్లపల్లి – నల్లమాడ మధ్య ఉన్న విలువైన చెరువు భూములను కబ్జా చేశాడని స్థానికంగా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక మద్యాన్ని నల్లమాడ క్రాస్ లో ఉన్న సలామ్ అనుచరుడికి చెందిన ఓ దుకాణంలో యథేచ్ఛగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా పేదలతో ఇంటి పట్టాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేసినట్లు సలామ్ పై ఆరోపణలు ఉన్నాయి. తనకు మాజీ మంత్రి బాగా తెలుసని, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ కొందరు అమాయకులతో డబ్బు వసూలు చేసినట్లు పలువురు చెబుతున్నారు. కర్ణాటక మద్యం అక్రమ రవాణా చేస్తూ సలామ్ అనుచరులు కొంతకాలం క్రితం ఓడీసీ లోను, నల్లమాడలోనూ పోలీసులకు పట్టుబడినట్లు తెలుస్తోంది. జైలుకు వెళ్లిన ఆ అనుచరులు ఇటీవలే బెయిల్ పై విడుదలైనట్లు సమాచారం.

**మాజీ మంత్రి.. ఏపీయూడబ్ల్యూజే నాయకుల సమక్షంలోనే విలేకరిపై దాడికి యత్నం**

ఇటీవల మాజీ మంత్రి వ్యవహారంపై వరుసగా కథనాలు రాసిన 'సూర్య' ప్రతినిధి డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ అంతు చూస్తానంటూ మాజీ మంత్రి అనుచరుడు సలామ్ సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ వార్తా కథనాల విషయమై మాట్లాడదాం రమ్మని ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులతో పాటు విలేకరి ఉద్దండం చంద్రశేఖర్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మూడు రోజుల క్రితం మాజీ మంత్రి పిలిపించారు. అయితే పార్టీ కార్యాలయంలో ఉన్న మాజీ మంత్రితో ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు పుల్లయ్య, బాబు సమక్షంలో మాట్లాడుతున్న విలేకరి చంద్రశేఖర్ పై సలామ్ తో పాటు మరికొందరు దాడికి యత్నించడం గమనార్హం. దీంతో అక్కడి నుంచి ప్రాణభయంతో బయటకు పరుగు తీసిన చంద్రశేఖర్ ను వెంటడుతూ.... 'రేయ్... మా సార్ పైనే వార్తలు రాస్తావా? నీ అంతు చూస్తా' అంటూ సలాం, మరికొందరు మాజీ మంత్రి అనుచరులు మూకుమ్మడిగా దాడికి ప్రయత్నించారు. ఇంతలో అక్కడున్న ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులతో పాటు మరికొందరు వారిని గట్టిగా అడ్డుకోవడంతో విలేకరి చంద్రశేఖర్ అక్కడి నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. అంతకు ముందు రోజే మాజీ మంత్రి అనుచరుల నుంచి తనకు ప్రాణహాని ఉందని విలేకరి చంద్రశేఖర్ పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్లో ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు, తోటి పాత్రికేయులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఇకపై వ్యతిరేక వార్తలు రాస్తే పుట్టపర్తి నియోజకవర్గంలో తిరగనివ్వబోమని, నీ ఇంటిని ముట్టడిస్తామని సోషల్ మీడియాలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించిన సలామ్ పైన, చంద్రశేఖర్ వ్యక్తిగత జీవితం గురించి నీచమైన పదజాలంతో వాట్సాప్ గ్రూపులలో కొంతమంది వ్యక్తులతో పోస్టులు పెట్టించిన పీఆర్వో సంతోష్ రెడ్డి పైన ఐటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తాను చేసిన ఫిర్యాదుపై పోలీసులు మౌనం వహించారని పాత్రికేయుడు చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. తనను వార్తలు రాయనివ్వకుండా సలామ్, మరికొందరు దాడులకు పాల్పడుతున్నారన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల నుంచి కనీస స్పందన లేదని, తనను మాజీ మంత్రి అనుచరులు చంపేసిన తర్వాత పోలీసులు చర్యలు తీసుకుంటారా? అంటూ చంద్రశేఖర్ 'మేజర్ న్యూస్' తో వాపోయాడు.



# గైనకాలజిస్టుగా ఫాతిమాబీ

**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సి)కి గైనకా లజిస్టుగా పాతిమాబీ నియమితులయినట్లు సీహెచ్ సి వైద్యాధి కారి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆసుపత్రి సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పామిడి ప్రభుత్వాసుపత్రికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా పక్క మండలాల నుంచి ఎంతో మంది మహిళలు వైద్య సేవలకు వస్తుంటారన్నారు. గైనకాలజిస్టు అత్యవసరాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో చర్చించి గైనకాలజిస్టును నియమించారన్నారు. కర్నూలు నుంచి ఒక్కడికి రెగ్యులర్ గైనకాలజిస్టును నియమించడంపై ప్రజజలు హర్షం వ్యక్తంచేశారు. మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ మహేష్, డాక్టర్ ఫాతిమాబీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చింకల రాజగోపాల్, పూజారి లక్ష్మిదేవి, హెడ్ నర్సు శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తిస్తాం

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రజా రంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబే రాబోయే 15 ఏళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తపరిచారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఏ విధంగా అయితే ప్రభుత్వం పని చేస్తుందో అంతే బాధ్యతగా పార్టీ క్యాడర్ కోసం పని చేస్తామన్నారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుందన్నారు. అదే విదంగా ప్రతిపక్షాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. గ్రామ, మండల కమిటీల ఎంపిక ప్రక్రియకు ఎవరిని ఎంపిక చేయాలనుకొంటున్నారో కలసికట్టుగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఆనందా రాజులు, కన్వీనర్ లాలెప్ప, సీనియర్ నాయకులు వేలూరు మరియప్ప, చంద్రశేఖర్ గుప్తా, మారుతి ప్రసాద్, ముజ్జు, మాజీ ఎంపీపీ కవిట్టు మాబు, పంచాయతీ మెంబర్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు విశిష్ట సంఖ్య నమోదైతేనే... వ్యవసాయ పథకాలకు అర్హత

## మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్నదాతలు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకుంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వ్యవసాయ పథకాలకు అర్హత కలిగి ఉంటారన్న విషయాన్ని గ్రామాల్లో విస్తృతం చేయాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఉద్యాన శాఖ కార్యాలయంలో ఏవో శుభకర్ ఆధ్వర్యంలో సిబ్బందికి ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమిద్యాల 32 శాతం, రాకెట్ల45 శాతం, పెద్ద కౌకుంట్ల 46 శాతం రైతుల మాత్రమే రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకున్నారని, నమోదులో వేగం పెంచాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న యాంత్రీకరణ పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పిఎం కిసాన్ పథకానికి నమోదు చేసుకున్న అర్హులైన రైతుల వివరాలు ప్రదర్శనలో ఉంచాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోషక పక్షోత్సవాలు



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని మంజూ టాకీస్ అంగన్వాడీ సెంటర్లో బుధ వారం ఐసీడిఎస్ ఆధ్వర్యంలో పోషక పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలకు పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. అందుబా టులో తక్కువ ధరకు లభించే ఆకుకూరలు, కూరగాయాల్లో ఎంతో విలువైన పోష కాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పోషక విలువలు కల్గిన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రామలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు జయంతి, షేకున్బీ, హెల్పర్లు మాబున్ని, కీర్తి, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

# సంక్లిష్టమైన అర్జీలపై నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలి

**-గ్రామస్థాయిలో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలి**

**-గుంతకల్లు రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రెవెన్యూకి సంబంధించిన దీర్ఘకాలికం గా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, ఆదేశించారు. గ్రామస్థాయిలో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాల న్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి ఆర్జీలను విచారణ చేసి పరిష్కారం చేయడం చేయాలన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్ లోని ఎస్ ఎస్ జి ఎస్ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు సంబంధించిన జిల్లా అధికారులు, తహసీల్దార్లు, పిజిఆర్ఎస్ సిబ్బంది, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులతో ఈ సర్వీసెస్, పీజీఆర్ఎస్, ల్యాండ్ అక్విజేషన్, సర్వీస్ మ్యాటర్స్, కోర్టు కేసులు, 22 ఏ కేసులు, చుక్కల భూమి తదితర అంశాలపై నిర్వహించిన రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడవ అతిపెద్ద జిల్లాగా ఉన్నందున పిజిఆర్ఎస్ అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, గతంలో జాయింట్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో దాదాపు నాలుగు వందలు అర్జీలు వచ్చేవని, ఇప్పుడు కూడా అంతే అర్జీలు వస్తున్నాయని, కావున జిల్లాలోని అధికారులు రెవిన్యూ సిబ్బంది నాణ్యతతో సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ వసంతబాబు, ఎస్డీసి ఆనంద్, సర్వే ఎడి రూప్ల నాయక్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియజుద్దీన్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, డివిజన్ మండలాల తహసీల్దార్ లు, డిప్యూటీ తహసీల్దర్ లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిసిపియన్‌డిటి చట్టంపై ముమ్మర ప్రచారం

## డియంహెచ్. డా.ఈబి దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం మీద జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డా.ఈ.బి.దేవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రసార మాధ్యమా లు అయినటువంటి సినిమా థియేటర్స్ మరియు ఆకాశవాణి రేడియో దినసరి కార్యక్రమ ప్రసారాల్లో ఆయా కార్యక్రమాల విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన వీడియో మరియు ఆడియో క్లిప్పింగులను ప్రసారం చేసి ఆడపిల్లల విలువ ప్రజలకు తెలిపి తద్వారా జిల్లాలో లింగ నిష్పత్తిని, ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని కమిటీ సభ్యుల సమక్షంలో వివరించారు. అదేవిధంగా జిల్లాలో అన్ని పబ్లిక్ ప్రదేశాలలో రేడ్ స్వచ్ఛంద సమస్థ ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యత పైన వాల్ రైటింగ్స్ రాయడం జరుగుతున్నదని అలాగే జిల్లా లో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వారి సమక్షంలో ప్రజలందరికీ మండల కేంద్రం పరిధిలో మరియు క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టి ఆయా వివరాలను జిల్లా కార్యాలయానికి సకాలంలో పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కమిటీ సభ్యులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై తమ తమ విలువైన అభిప్రాయాలను సమావేశం నందు చర్చించి తగు సూచనలు అందించారు . ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్, చిన్నపిల్లల నిపుణులు డా రవి కుమార్ , స్త్రీ వ్యాధి నిపుణులు డా, రేణుక ప్యాథలజిస్ట్ డా శ్రావణి ,ఆర్ డి టి సమస్థ డా దుర్గేశ్ ,డి పి ఆర్ ఓ. గురుస్వామి , రెడ్స్ సమస్థ భానూజా, ఐసి డి యస్ చంద్రకళ ,డెమో త్యాగరాజు, గంగాధర్ , వెంకటేష్, విజయ్ ,కిరణ్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి , శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఘనంగా ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ వార్షికోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రాంనగర్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్, కొర్రకోడు స్కూల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, బెస్ట సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మేక చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జస్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో చిన్నారి విద్యార్థులకు సకల వసతులు కల్పించామని, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో ఆల్ఫాబెట్జ్ దిన దిన అభివృద్ధి చెందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## శ్రీ అయ్యప్ప స్వామి మాలధారులకు ఇరుముడి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం కేరళ శ్రీ అయ్యప్ప స్వామి విషు పూజ స్వామి దర్శనార్థం కనేక ల్ దేవాలయంలో గురుస్వాములు తిమ్మప్ప నాగప్ప ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే వివిధ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గురు స్వామి తిమ్మప్ప మాట్లాడుతూ విష్ యు పూజ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం వినయ్ స్వామి బాలకృష్ణ స్వామి నాగార్జున స్వామి సుధాకర్ స్వామి ప్రశాంత స్వామి ఇరుముడి కార్యక్రమం కట్టుకొని మాల ధరించిన స్వాములు శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి జనవరి వరకు మాలధారణ వేసి శబరిమల కి పోయేవారు ఏడాది విషు పూజ కోసం మాలలు వేశారు అన్నారు ఇరుముడి కార్యక్రమం అయిన తర్వాత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఇరుముడి నెత్తిపై పెట్టుకుని శరణు ఘోష చెప్పుకుంటూ శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం టెంపో బస్సుల్లో శబరిమలకు బయలుదేరారు.

## జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో... క్రీడా సామాగ్రి పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సెపక్ తక్రా క్రీడను నియోజకవర్గ స్థాయి నుంచి జాతీయస్థాయిలో రాణించే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు తీర్చిదిద్దడం అభినందనీయమని ఇండోర్ స్టేడియం ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటస్వామి చౌదరి, సెపెక్ తక్రా అసోసియేషన్ ప్రెసిడెంట్ షాహీన్ కొనియాడారు. బుధవారం సెపక్ తక్రా సర్వసభ్య సమావేశాన్ని స్థానిక ఇండోర్ స్టేడియం లో నిర్వహించగా ప్రభుత్వ వైద్యులు వెంకటస్వామి చౌదరి, సెపక్ తక్రా అసోసియేషన్ ప్రెసిడెంట్ షాహీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఏడాదిలో ఏ ఏ అంశాలలో ఎలాంటి క్రీడాంశాలు నిర్వహించాలో సమీక్షించారు. జాతీయస్థాయిలో పథకాలు సాధించిన క్రీడా క్రీడాకారులను మరింత ప్రోత్సహించి ప్రశంసించారు. జిల్లా వ్యాప్తంగా 12 సెపక్ తక్రా క్లబ్బులకు జిల్లా సెపక్ తక్రా అసోసియే షన్ తరఫున క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని ఉచితంగా పంపిణీ సమావేశానికి హాజరైన క్రీడా సంఘం సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయుల కు జిల్లా సెపక్ తక్రా చైర్మన్ సప్తగిరి మల్లికార్జున భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం ఉపాధ్యక్షులు నర్రా కేశన్న, చార్లెస్, సోమశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, నాగరాజు, మంజునాథ్, ప్రభాకర్, రాజేష్, హలీమా, కృష్ణ, శ్యామల, రుద్ర, అనిత, నాగేంద్ర, ఎర్రి స్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

( కథనం- 2 )

# అవినీతి సామ్రాట్







## లేని భూములు అమ్మకాలతో రూ. కోట్ల అక్రమార్జన

- పలు పోలీస్ స్టేషన్ లలో బాధితుల ఫిర్యాదు
- తాజాగా వెలుగులోకి.. ఆ బిల్డింగ్ అనుమతుల్లో రూ.60 లక్షలు ప్రభుత్వానికి మోసం
- ఇది మెహరాజ్ మోసాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : అవినీతి, అక్రమాలు చేయడంలో ఇతను మెహ "రాజ్ అట. మొన్నటి వరకు పేద మధ్యతరగతి ప్రజలను ఆయనకు సంబంధమే లేని స్థలాలను యథేచ్ఛగా విక్రయించి, అదే మోసం చేసి అక్రమ ఆస్తులతో అవినీతి సామ్రాట్‌గా తన పేరును సార్థకం చేసుకున్నా డట. "నేటి దినపత్రిక సూర్య" ఇదే విషయాన్ని ఏప్రిల్ 9న "నిరుపేదలే టార్గెట్‌గా మెహరాజ్ మోసాలు" అంటూ ఒక కథనాన్ని ప్రచురించింది. అందుకు సంబంధించిన పక్కా ఆధారాలను సర్వేనెంబర్ 9/1 లో ప్లాట్ నెంబర్ 214లో మూడు సెంట్ల స్థలం ఉందని సెంటు 4.41 లక్షలు చొప్పున మూడు సెంట్లకు గాను రూ, 13.23 లక్షలు తీసుకొని పక్కనోడి స్థలాన్ని ఎంచక్కా రిజిస్ట్రేషన్ చేయించి ప్లేట్ ఫిరాయించిన విషయాన్ని వివరించాము. ఇది మరవక ముందే మరో మోసం ఇలా వెలుగులోకి వచ్చింది.


Anantapur Municipal Corporation
TOWN PLANNING SECTION
BUILDING PERMIT ORDER

ఆ అధునాతన భవంతికి ఇదిగో ఈ విధంగా తికమక అనుమతులు..

### ఆ బిల్డింగ్ తికమక అనుమతులతో ప్రభుత్వానికి రూ. 60 లక్షలకు పైగా మోసం

గుత్తి రోడ్డు ఎన్టీఆర్ మాకు సమీపంలో మెహరాజ్‌కు చెందిన ఈ అధునాతన బహుళ భవంతిని ఒక్కసారి ఏ అధికారైన పరిశీలించి ఆ భవన యాజమాని నగరపాలక ప్లానింగ్ విభాగం నుండి పొందిన అనుమతి కాపీని పరిశీలిస్తే కళ్ళు బైర్లు కమ్మల్సిందే. అట్లుంటాది మరి మన మెహరాజ్ మోసం. ఈ భవనానికి పూర్తిగా రెసిడెన్సి అనుమతి తీసుకుని పక్కాగా కమర్షియల్ గా నిర్మించేశాడు. అది కూడా సుమీ ఈయన ప్రభుత్వానికి చెల్లించిన 14% పన్ను చూస్తే ఇదేమి అనుమతి రా స్వామి అని ఎవరైనా ముక్కున వేలు వేసుకోవాల్సిందే. అక్కడ సెంటు స్థలం విలువ రూ.40 లక్షలు ఉంది. ఏ లెక్కన తీసుకున్న మొత్తం స్థలం విలువ నాలుగు కోట్లు, ఈ ప్రకారం బిల్డింగ్ ప్లాన్ అనుమతి పొందాలంటే 14 శాతం పన్ను ప్రకారం ఎంత లేదన్న రూ.60 లక్షలకు పైగా నగరపాలక సంస్థకు పన్ను రూపేణా చెల్లించాల్సి ఉంది. అట్లాంటిది మన మెహరాజ్ చెల్లించిన 14% చెల్లించిన పన్ను ఎంతో మీకు తెలుసా కేవలం రూ, 24,400 మాత్రమే. మొత్తం ఇంత పెద్ద అధునాతన బహుళ వాణిజ్య సముదాయానికి గాను కేవలం ప్లానింగ్ అనుమతులకు చెల్లించింది ఇతర అన్ని ఖర్చులు కలుపుకొని రూ. 1,34,177 మాత్రమే. చిన్నపాటి రెండు సెంట్ల స్థలంలో ఇల్లు కట్టుకోవాలి అన్న మన నగరపాలక నుండి అనుమతి పొందాలంటే కనీసం మూడు లక్షలు చెల్లించాలి. అట్లాంటిది ఇంత పెద్ద బహుళ వాణిజ్య సముదాయానికి చెల్లించింది కేవలం రూ.1.34 లక్షలు మాత్రమే. అది మన అవినీతి సామ్రాట్ లెక్క, ఇందులో కూడా ఆ భవనానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ ను రోడ్ లోనే ఏర్పాటు చేశారు. ఇది సరిపోదని ఆ బిల్డింగ్ పై మళ్లీ అనధికారిక సెల్ టవర్ ఏర్పాటు చేయించుకున్నాడు. ఆ దృశ్యాన్ని పాఠకులారా ఈ కథనంలో వీక్షించండి అమాంతం. ఈ మెహరాజ్ భూ "మోసాలపై ఇప్పటికే జిల్లా పోలీస్ యంత్రాంగం చాలా సీరియస్ గా ఉందని తెలిసింది. బాధితుల ఫిర్యాదును మరోసారి పరిశీలిస్తే మాత్రం మెహరాజ్ మోసాలకు కటకటాలు తప్పవని కూడా తెలుస్తోంది. మరో కథనంలో మరిన్ని మెహరాజ్ మోసాలను ఉన్నతంగా ఉన్నత అధికారులకు పాఠకులకు తెలియజేసేలా "మేజర్ న్యూస్" ప్రయత్నం చేస్తుంది.

## పోషణ పక్వాడ నమోదుపై అవగాహన



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని అడపాలవీధిలో ఉన్న 1-2, అంగన్వాడీల కేంద్రాలలో బుధవారం అంగన్వాడీ ద్వారా గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు అందజేసే పోషణ పక్వాడకు సంబందించిన విషయాలను కదిరి ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగానే ఆయా కేంద్రాలలో సీడీపీఓ లబ్దిదారులతో సమావేశం నిర్వహించి అంగన్వాడీ లభిస్తున్న పోషణ పక్వాడను గర్బవతులు సద్విని యోగం చేసుకోవాలనిసూచించారు. పోషణ పక్వాడకు సంబందించి స్వీయ ట్రాకర్ విధానంపై కార్యకర్తలకు వివరించారు. అలాగే లబ్దిదారులతో సీడీపీఓ మాట్లాడుతూ మీకు మీ కార్యకర్తలు సక్రమంగా పౌష్టికాహారం అందిస్తున్నారా? లేదా? అని తెలుసుకోవడం జరిగింది. కార్యకర్తల, ఆయా సమయ పాలన పాటిస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. లబ్దిదారుల అంతా బాగానే ఉందని సీడీపీఓకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మమతతో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, పాల్గొన్నారు.

## రాయలసీమ దళిత సంఘం జిల్లా అధ్యక్షులుగా అరవింద్ రమేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయలసీమ దళిత సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులుగా అనంతపురం రూరల్ మండలం చెందిన అరవింద్ రమేష్ ను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తగరం రామాంజనేయులు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అరవింద రమేష్ మాట్లాడుతూ రాయలసీమ దళిత సంఘం అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లాలో షెడ్యూల్ కులాల సంక్షేమం, రక్షణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధనకు , రాజ్యాంగాన్ని కాపాడే విధంగా పోరాటాలు చేపడతామని తెలియజేశారు.

## రేషన్ బియ్యం పంపిణీ చేయలేదని తహసిల్దార్‌కు వినతి



అగళి మేజర్ న్యూస్: అగళి పంచాయతీలోని ఎం.ఎం. పాళ్యం గ్రామంలో సుమారు 20 మందికి రేషన్ సరుకులు పంపిణీ చేయలేదని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు. రేషన్ షాపులలో ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేయటం లేదని బియ్యం స్టాక్ తక్కువ వచ్చిందని డీలర్లు చెబుతున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు తహ సిల్దార్ స్పందిస్తూ మండలంలోని డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతినెల రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేసే లా తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సాదరి శ్రీనివాస్, లింగరాజు,హరీష్, మంజు, అక్లీమ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిగేనహళ్లి పంచాయితీలో రెచ్చిపోతున్న దొంగలు

పరిగి మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. వరుస దొంగతనాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకొని పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. పరిగి మండల0 కోడిగేనహళ్లి పంచాయితీ విద్యానగర్ లో లోదొంగలు హడలెత్తించారు. ఇటీవలే వరుసగా ఐదు చోట్ల చోరీకి పాల్పడ్డారు. దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోపిడీకి పాల్పడ్డారు. విద్యానగర్ కి చెందిన ఇంటి నంబరు.3-375/3 తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న 35 తులాల బంగారం 40 వేలకు పైగా నగుదును మంగళవారం రాత్రి దోచుకెళ్లినట్లు ఇంటి యజమాని శంకరప్ప తెలిపారు. 30తులాలు బంగారం అంటే 348గ్రాములు . 32లక్షలువిలువైన ఆభరణాలు దోచుకుపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. అయితే దొంగతనాలు చేస్తున్నది అనుభవం ఉన్నవాళ్ళ లేక పక్క రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల అనే అనుమానం ప్రజల్లో మొదలు అయింది . పక్కన ఉన్న ఇళ్లకు కూడా శబ్దం లేకుండా దొంగతనాలు చేయడంలో ఆరితేరినట్టు స్పష్టంగా కనిపిస్తోంది.ఈ విషయంపై బాదితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి నరసింగప్ప ఎస్ఐ రంగడు యాదవ్ క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలు ఇతర ఆధారాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# వైభవంగా చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవం

## - అడుగడుగునా భక్తుల నీరాజనం - జ్యోతి ఉత్సవానికి పోటెత్తిన భక్తులు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జ్యోతి మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది .ఏ. కొత్తపల్లి గ్రామానికి చెందిన క్రీ శే పొట్ట నరసింహారెడ్డి వారి భార్య లక్ష్మీ నారాయణమ్మ కుటుంబ సభ్యులు మాజీ జడ్పీటీసీ పొట్ట పురుషోత్తం రెడ్డి (ఆలయ ధర్మకర్త) ఉమాదేవి , జయదేవ రెడ్డి, గీతమ్మ, మల్లికార్జున రెడ్డి, పూజిత రక్షిత్ రెడ్డి ,పూజా రెడ్డిలు ఉత్సవ నిర్వాహకులు ఉభయదారులు గా వ్యవహరించారు. కర్ణాటక నుంచి తెప్పించిన మల్లె పూలతో ఉత్సవ రథాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. విద్యుత్ కాంతులతో అలంకరణ చేసి అనంతరం 8:40 నిమిషాలకు అమ్మ వారి రథం ఆలయం నుండి ప్రారంభించారు. భక్తులు వీక్షించడానికి డప్పు మంగళ వాయిద్యాలు నడుమ సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తి గీతాలతో సాంప్రదాయ బద్ధంగా గ్రామ నడి బొడ్డున ఉట్టి ప్రాంతం వరకు అమ్మ వారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు .ఉట్టి వద్ద అశేష జనసందోహం మధ్య భక్తులు పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వ హించి అమ్మవారికి పుణ్య హవచనం , జంతు బలిహరణం, చేసి శాంతి పూజలు నిర్వహించారు. భక్తు లకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఉట్టి దగ్గర వద్ద శ్రీ జ్యోతిని ఎత్తుకొని అమ్మవారి ప్రత్యేక రథం ముందు ఊరేగింపు నిర్వహిం చారు. ఆలయం వరకు జ్యోతిని తిలకించేందుకు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మ కర్త పొట్టా పురుషోత్తం రెడ్డి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి పసుపు కుంకం టెంకాయ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జ్యోతి ఉత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్లమాడ సిఐ నరేంద్ర రెడ్డి , ఇన్చార్జి ఎస్సై మల్లికార్జున్ రెడ్డి , ఏఎస్ఐ వెంకట రాముడు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందో బస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులుతో పాటు మండల ప్రజలు, వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున శ్రీ జ్యోతి ఉత్సవాలకు తరలి వచ్చారు.

### భక్తులకు అన్నదానం

జ్యోతి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నదాన సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో తృప్తి పెద్దక వెంకటరమణారెడ్డి (బాబు) జ్యోతి



ఉత్సవాలకు హాజరు అయిన భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషకరంఅని అన్నదానం నిర్వా హకులు పెద్దక్క వెంకట రమణారెడ్డి (బాబు) తెలిపారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి



ఉత్సవాలకు విచ్చేసిన అశేష జనవాహినికి అమ డగూరు మండలం చీకరేవులపల్లి గ్రామానికి చెందిన పెద్దక వెంకట రమణారెడ్డి (బాబు సహకారంతో) పాటు చీకిరేవులపల్లి ,రెడ్డి వారిపల్లి, గంగిరె డ్డిపల్లి ,బలకవారిపల్లి, నల్లగుట్లపల్లి ,గ్రామాలకు చెందిన గ్రామస్తులు శ్రీ చౌడేశ్వరి ఆలయం ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి జ్యోతి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున అన్నదాన సౌకర్యం కల్పించడం తో జ్యోతి ఉత్సవాలకు హాజ భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోషణ పక్వాడా అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలో కోటపల్లి 1,2 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడా కార్యక్రమం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తన బిడ్డను గర్భము నుండి మంచి పౌష్టికాహా రాముతో కపాడితే బిడ్డ భవిషత్తులో ఎటువంటి రోగాలు బారిన పడకుండా చిన్నారులు మంచి ఎదుగుదల ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది భాగ్యమ్మ, సాయిలక్ష్మి, పద్మావతి, మాధవి, మంజుల, మగబుల్బీ తల్లులు, పిల్లలు, గర్భవతులు, బాలింతలు, బాలికలు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు బుధవారం ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డికి 14 పంచాయతీ ల ఉపాధి హామీ క్షేత్ర సహా యకులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న క్షేత్ర సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,2016 నుంచి ఒక్క రూపాయి కూడా జీతం పెంచకుండా వివక్షత చూపిస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాకతోనైనా ఉపాధి సిబ్బంది కి లబ్ధి చేకూరుతుందని, శక్తికి మించి సేవలందిస్తున్న సేవలను గుర్తించలేదని వారు వాపోయారు. అర్హత ఉన్న ఉపాధి క్షేత్ర సహాయకుడు సాంకేతిక సహాయకులుగా, కంప్యూటర్ ఆపరేటర్లు నియమించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు హేమంత్ రెడ్డి, నాగరాజు , ప్రసాద్ రెడ్డి, వీరాంజనేయులు నాయక్, మధు సూదన్, శ్రీనివాసులు , పరమేశ్వర్ రెడ్డి, బాబుద్దీన్, పాల్గొన్నారు.

## రంగస్థల దినోత్సవం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని స్వరరాగ నాటక కళాసమితి ఉచి త శిక్షణాలయ 0లో ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం దేవరా జు ఆధ్వర్యంలో బుధవా రం తెలుగు నాటక రంగస్థల దినోత్సవ వేడుకలను కళాకారులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవరాజు, పుంజా కృష్ణారావు మాట్లాడుతూ 1848 ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం పంతులు జన్మించారన్నారు. 1880లో రత్నావళి అను నాటకాన్ని రచించి రంగస్థలంపై ప్రదర్శించారన్నారు. వీరేశలింగం పంతులు జన్మది నమును పురస్కరించుకొని ప్రభుత్వం తెలుగు నాటక రంగస్థల దినోత్సవం ప్రకటిం చిందన్నారు. అందులో భాగంగం 40 ఏళ్లుగా కళాకారునిగా 103 ప్రదర్శనలు ఇచ్చిన పంజా కృష్ణారావు, సీనియర్ కళాకారుడు కొప్పలకొండ బెస్త ఓబులేసుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తర్నరాజు, బెస్త సుబ్రహ్మణ్యం, నాగార్జున. నారాయణ, చెన్నప్ప. నారాయణరెడ్డి. చెన్నయ్య, చిదంబరయ్య పార్ధసా రధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి సంస్థకోసం స్పందించిన దాతలు



అగళి మేజర్ న్యూస్: ఆర్డిటి సంస్థ చేపట్టిన స్పందించు, సాయం అందించు కార్యక్రమానికి అగళి గ్రామానికి చెందిన ఫణికుమార్ తనయుడు రూ.5000, జడ్పిటిసి ఉమేష్ రూ.2000, డొక్కలపల్లి కుమారస్వామి రూ. 1000, శ్రీనివాస్ రూ.500 తదితరులు బుధవారం ఆర్డిటి సంస్థకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆర్డిటి ఏరియా కోఆర్డినేటర్ ఓబులేసు మాట్లాడుతూ ఇండియా ఫర్ ఇండియా ప్రోగ్రాం ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లల చదువులకు మరియు తల సేమియా వ్యాధితో బాధపడే పిల్లలకు రక్తమార్పిడి మరియు ఆర్ డి టి సంస్థ ద్వారా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంచి మనసున్న మారాజులు స్పందించి ఈరోజు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.

# అభివృద్ధికి చిరునామా సత్యకుమార్

**-10 నెలల్లోనే ధర్మవరంలో అభివృద్ధి పవనాలు**
**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**
**-కాషాయ కండువా కప్పుకున్న నేలకోట గ్రామ బీసీ, ఎస్సీ నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధికి చిరునామా అని , అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం మండలం నేలకోట గ్రామానికి చెందిన బీసీ మరియు ఎస్సీ సామాజిక వర్గ నాయకులు అదెప్ప, కోటప్ప వారి అనుచర వర్గం భారతీయ జనతా పార్టీ తత్వానికి ఆకర్షితులై, గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వీరు ఆకర్షితులయ్యారని, భాజపా నాయకత్వంపై నమ్మకంతో పార్టీలోకి చేరడం హర్షణీయమన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకత, అభివృద్ధి, సంక్షేమం మీద నిలబడే పాలన అందించడానికి భాజపా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముందు ముందు నేలకోట గ్రామంలో సచివాలయం ఎదురుగా కొత్తగా నిర్మించిన రచ్చకట్టను ప్రారంభించిన హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో అంబటి సతీష్, మైనార్టీ నాయకులు నబీ రసూల్, నేలకోట రాము, ప్రకాష్ గౌడ్, ఏలుకుంట్ల లక్ష్మీ నారాయణ, పోతుకుంట రాజు, సాకే చంద్ర మహేష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కీర్తిని చాటిన కళాకారులు

**-కందుకూరి విశిష్ట పురస్కారాలు అందుకున్న 13 మంది**
**- కళాకారుల ఎంపిక కమిటీ సభ్యులుగా ఎల్కేపి కార్యదర్శి పద్మజ**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** లలిత కళా పరిషత్ 13 మంది కళాకారులు జిల్లా కీర్తిని మరొకసారి చాటారు. విజయవాడలోని తుమ్మల కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన నాటక రంగం లో పౌరాణిక సాంఘిక కళాకారులకు కందుకూరి వీరేశలింగం అవార్డులను ప్రధానం చేశారు. రాష్ట్రస్థాయిలో అవార్డు గ్రహీతలకు లక్ష రూపాయలు జిల్లాస్థాయి అవార్డులు పదివేలు తో పాటు జ్ఞాపిక శాలువాలకు సత్కరించారు. ఈ సందర్భంగా లలిత కళా పరిషత్ కార్యదర్శి పద్మజ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా కు చెందిన కళాకారులకు 13 అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉంది అన్నారు. వారిలో వాల్మీకి కుల్లాయప్ప, లక్ష్మీనారాయణ సంగాల నారాయణస్వామి, ఆనంద్ ఆదినారాయణ రెడ్డి, నారాయణస్వామి, వరప్రసాద్ లతోపాటు మరి కొంతమందికి అవార్డులను ప్రధానం చేశారన్నారు. గతంలో కూడా కార్యదర్శి దివంగత నారాయణస్వామి ఉన్నప్పుడు ఏకంగా ఆరు నంది అవార్డులను జిల్లా కళాకారులకు రావడం ఎంతో గర్వకారణం. అదే రీతిన ఈ ఏడాది 13 అవార్డులు రావడం లలిత కళాపరిషత్ కీర్తి ని నలు దిశల వ్యాపించిందన్నారు. అంతే కాకుండా కళాకారుల ఎంపిక కమిటీలో కమిటీ సభ్యులుగా తనను ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని పద్మజ అన్నారు.

# ఉపాధి కూలీలకు వేసవిలో మౌలిక వసతులు కల్పించాలి

**-ఎంపీడీవో విజయలక్ష్మి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఉపాధి పనులకు వచ్చే కూలీలకు వేసవి కాలంలో మౌలిక వసతులు నీడకు షెడ్లు , త్రాగునీరు, మజ్జిగ అందించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వేసవికాలంలో వారికి వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించాలని ఎంపీడీవో విజయలక్ష్మి ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందికి సమావేశ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గోకులం పథకం కింద గొర్రెలకు ఆవులకు షెడ్ల నిర్మాణానికి అర్హులందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు . ఈ కార్యక్రమంలో ఏపీఓ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో.. మెరిసిన విద్యార్థిని

తాడిపత్రి, మేజర్ న్యూస్:ఈనెల 12 వ తేదీన ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ద్వితీయ సంఎం ఫలితాలలో తాడిపత్రి పట్టణంలోని శ్రీ సాయిసిద్ధార్థ కళాశాల విద్యార్థిని ఆర్కాట్ మెహెక్ సుల్తానా 992/1000 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు కళాశాల యుజమాన్యం తెలిపింది.

మెహెక్ సుల్తానా తండ్రి షామీర్ బాషా, పుట్లూరు మండలం,చాల వేముల ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేస్తున్నారు.

మెహెక్ తల్లి కలీ మున్నీసా, తాడిపత్రి పట్టణంలో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.ఇంజినీరింగ్ లో కంప్యూటర్ సైన్స్ చేస్తానని మెహెక్ సుల్తానా తెలిపారు. అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస రావు, వైస్ ప్రిన్సిపాల్ వి.రాజశేఖరరెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం తమ కళాశాలకే గర్వకారణంగా ఉందన్నారు.



# రామగిరిలో జోరందుకున్న తెదేపా సభ్యత్వ కార్డుల పంపిణీ



**రామగిరి మేజర్ న్యూస్:** తెదేపా కార్యకర్తల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినూత్న రీతిలో తెదేపా సభ్యత్వకార్డులను కార్యకర్తల శ్రేయభివృద్ధి కోసం పంపిణీ చేయడం జరుగుతుంది. బుధవారం మన ప్రియతమ నేత పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండల కేంద్రంలో సభ్యత్వం చేసుకున్న ప్రతి సభ్యుని ఇంటికి వెళ్లి స్వయంగా తెదేపా నాయకులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని సాయి కాలనీ తెదేపా సభ్యత్వ కార్డులతో తెదేపా కార్యకర్తలు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, కందిబేళ్ళ సురేష్, జి గంగిరెడ్డి యాదవ్ ,పూజారి అక్కులప్ప, పేపర్ శ్రీనివాసులు, క్రాంతి, వడ్డే నాగరాజు ,చల్లగుండ్ల మల్లేష్ ,ఆవులు ముత్యాలు, జి అక్కులప్ప తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో మాజీ మంత్రి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గుడిపల్లి గ్రామంలో వెలిసినటువంటి సజ్జగంట రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం మాజీ మంత్రి ఉషశ్రీ తమ మొక్కుబడును తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సురక్షితంగా సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, పట్టణ కన్వీనర్ గోవిందమ్మ, శ్రీనివాసులు, గుడిపల్లి పంచాయతీ రాజప్ప, కళ్యాణ్, ఆర్ సి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు పందిపర్తి పంచాయతీ మంచే పల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఎన్ క్రిష్టప్ప కుమారుడు (నాగేష్ మరియు పుష్పలత) వివాహ వేడుకల్లో మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలి,వానలకు పడిపోయిన అరటి తోటల పరిశీలన

**-రైతులను పరామర్శించిన**
**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలంలోని పిన్నదరి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు ఆకుల రంగనాయకులు ఆకుల హరి కలసి 16 ఎకరాలు అరటి తోటను సాగు చేశారు. అయితే నిన్నటి రోజు రాత్రి కురిసిన తీవ్రమైన గాలి వానల కారణంగా 6 ఎకరాలు నష్టపోయారు. అదే గ్రామానికి చెందిన వికలాంగుడు రైతు లోకేష్ కూడా 2 ఎకరాలు ప్రకృతి విపత్తుకు గురై నష్టపోయారు. ఇరువురి తోటలను ఆ రైతులతో కలిసి చిలకం మధుసూదన్ రెడ్డి సందర్శించి,రైతులను పరామర్శించి వారికి జరిగిన నష్టం గురించి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం హార్టికల్చర్ శాఖ అధికా రులతో మాట్లాడారు. దానికి వారు కూడా సానుకూలంగా స్పందించి రైతులకు తగిన సాయం అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయరామాంజనేయులు ,మండల అధ్యక్షులు ఎర్రమల మోహన్ గౌడ్ , డీలర్ రామచంద్ర రెడ్డి, గోపాల్,శ్రీకాంత్, శ్రీనివాసులు బిజెపి నాయకులు రమణ, శ్రీనివాసులు ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ లు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

# నేడు కలెక్టరేట్లో జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్ ను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకొని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిడి రాధిక తెలిపారు

# డిజిటల్ శక్తులతోను అప్రమత్తత అవసరం



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సమాజంలో ప్రజలు వ్యక్తులతోనే కాకుండా డిజిటల్ శక్తులతోను అప్రమత్తంగా ఉండాలని డీసీపీఓ మహేష్ పేర్కొన్నారు. బుధవారం చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, జిల్లా బాలల పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో నేటితరం పిల్లలు ఆన్లైన్ వేధింపులకు గురి కాకుండా ఎలాంటి విధి విధానాలు నిర్వహించాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు నిలుపుదల గురించి డివిజన్ స్థాయి మత పెద్దలతో పుట్టపర్తి మండల సమాఖ్య మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపిఓ మహేష్ మాట్లాడుతూ పెద్దలు పిల్లల కోసం సమయం కేటాయించకపోతే జరిగే పరిణామాలు గురించి తెలిపారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప మాట్లాడుతూ ఏ ఇంట్లో అయితే పిల్లల కోసం కాకుండా పిల్లలతో కలిసి జీవిస్తారో ఆ ఇంట్లో పిల్లలు సురక్షితంగా ఉంటారని, ఆ పిల్లలు నవసమాజ నిర్మాతలు అవుతారన్నారు. పిల్లలకు ఆన్లైనులో ఎవరి నుండైనా ప్రమాదం పొంచి ఉంది అని అనుమానం కలిగితే సైబర్ క్రైం టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని అలాంటి వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళిధర్, సోసియల్ వర్కర్ ఆనంద్,మత పెద్దలు అబ్దుల్ కయ్యుమ్,మహబూబ్ బాషా, ఇర్షద్, ఉమర్ ఫరూక్,మన్సూర్, వీర నారప్ప పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల అంగన్వాడీ మెర్జ్ సెంటర్ నందు బుధవారం సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు సూపర్వైజర్ లక్ష్మి పోషణ పక్వాడ ట్రాకర్పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పోషణ పక్వాడకు సంబందించి స్వీయ ట్రాకర్ విధానంపై కార్యకర్తలకు వివరించారు. లబ్దిదారుల స్వయంగా తమంతట తామే నమోదు చేసుకొనే విధానం, మొబైల్ ద్వారా ఓటీపీ పోషణ ట్రాకర్ లాగిన్లో కావడం, అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎంచుకోవడం, రిజిస్ట్రేషన్ ఫాంను సమర్పించడం అవగాహన కల్పించారు. మొదటి వంద రోజు ల నుండి గర్భస్త దశ నుండి రెండు సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ద వహించాలని సూచించారు. కార్యక్రమంలో లబ్దిదారులకు అందిస్తున్న సేవలు, పౌష్టికాహార పంపిణీపై లబ్దిదారులను సూపర్వైజర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగానే పౌషక ఆహారాన్ని కార్యక్రమంలో ప్రదర్శించి, వీటిని తీసుకోవడం వల్ల గర్బవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని, వాటి కలిగే ప్రయోజనాలను సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా పాల్గొన్నారు.

## వ్యాధి నిరోదక టీకాలు, వడదెబ్బపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివేకానంద రోడ్డు,చిత్రావతి రోడ్డు, నందు బుధవారం సామజిక ఆరోగ్య అధికారి నగేష్ వ్యాధి నిరోదక టీకాలు, వడదెబ్బ పై అవగాహన కల్పించుచూ గర్భవతులు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకొనవలనని,పౌష్టికాహరము తీసుకోవాలని, సకాలములో వ్యాది నిరోదక టీకాలు వేయించుకొని, ఆసుపత్రి లోనే కాన్పు చేయించు కొనవలెనని, బిడ్డకు పుట్టిన గంట లోపే తల్లి పాలు పట్టించ వలెనని, వ్యాధి నిరోదక టీకాలు సకాలంలో వేయించి పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యముగా ఎదగవలయునని మాత శిశు సంరక్షణ కార్డు, పిల్లల జన్మ దృవీకరణ పత్రము, ఆధార్ కార్డు జాగ్రత్తగా ఉంచుకొనవలెనని తెలియపరచి వడదెబ్బ పై అవగాహన కల్పించుచూ వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది. ఈకార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పుష్ప,అంజుల, అనుపమ ఆశా కార్యకర్తలు మంజుల,కాంతమ్మ, నాగరత్నమ్మ, ఉమ,రత్న కుమారి పాల్గొన్నారు.

## మన మిత్రను సద్వినియోగం చేసుకోండి : సీఈఓ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :పేద,ధనిక, పట్టణ, గ్రామీణ అనే తారతమ్యాలు లేకుండా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా జడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్య పేర్కొ న్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆకస్మిక సందర్భంగా ప్రజలకు అందిస్తున్న సేవలు, ఇటీవల చేపట్టిన సర్వేల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన మనమిత్ర వాట్స్ ఆప్ యాప్ ద్వారా 160 కీ పైగా సేవలు మొబైల్ ద్వారా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. పి జి ఆర్ ఎస్ లో చేసిన ఫిర్యాదులపై అధికారుల స్పందన ఏ విధంగా ఉందని పిర్యాధిదారులను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకానికి ఆధార్ తప్పనిసరి కానున్న నేపథ్యంలో 0-6 వయస్సు గల చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు కు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, అధికారులు వెంకటరమణ, పద్మ నాభరెడ్డి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశిలన...



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండలంలోని నార్సింపల్లి గ్రామంలో జరుగుతున్న ఫీడర్ ఛానెల్ పనిని ఎంపిడిఓ వెంకట రంగారావు పరిశీలించి పనిని సక్రమంగా ఇచ్చిన కొలతలు ప్రకారం చేయాలని, ప్రస్తుతం కూలీ రేటు కూడా 307/- రూపాయలు ఉందని తెలిపారు. కూలీలు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా చేసిన పనికి సంబందించిన వేతనాలు అందలేదని త్వరగా చెల్లించేలా చూడాలని కోరారు. దీనికి ఎంపిడిఓ స్పందిస్తూ వారంలోగా మీ ఖాతాలలో జమ అవుతాయని, అందరు కూడా ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే ఎపిడి చలపతి తో కలసి గ్రామంలో పశువులకు, గొర్రెలు మరియు మేకల తాగు నీటి కోసం నిర్మిస్తున్న తొట్టెల నిర్మాణం పనులను ఎపిఓ అనిల్ కుమార్ రెడ్డి మరియు ఎంపిడిఓ తో కలసి పరిశీలించి నాణ్యత బాగుండేలా నిర్మించాలని,అలాగే త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఆయన కోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: మున్సిపాలీటిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మునిసిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన లో భాగంగా కదిరి కదిరి మున్సిపల్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం ఇంచార్జ్ కమిషనర్ సాయి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా ఉపా ధ్యక్షులు జి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కారుణ్య నియామ కాలు చేపట్టాలని, గత సంవత్సరం 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలకు జీవోలు ఇవ్వా లని, కదిరి మున్సిపాలిటీలో పాడైపో యిన ట్రాక్టర్లకు మరమ్మతులు చేయాలని, పనిముట్లు ఇవ్వాలని, పాడైపోయిన కంపాక్టర్ ను రిపేరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు తిరుపాల్, బాలకృష్ణ, జనార్ధన, చెన్న కృష్ణ, రామాంజులు, లక్ష్మన్న, నరసింహ మూర్తి, సీఐటీయూ నాయకులు జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



కదిరి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ములకల చెరువు వద్ద మంగళవారం జరిగిన ఆటో ప్రమాదం లో కదిరి డిపో రిటైర్డు మాజీ కండక్టరు కుళ్ళాయప్ప మృతి చెందారు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు దహనక్రియలు ఖర్చుల కోసం పదివేల రుపాయలను కదిరి డిపో రిటైర్డు ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్.సి.ఎం బాష, ట్రెజరర్ నరసింగరావు కలసి కుళ్ళాయప్ప స్వగ్రామం వెళ్ళి కుళ్ళాయప్ప భార్యకు నగదు అందజేశారు. ఇందు లో రూ.5000లు రిటైర్డు ఉద్యోగుల సంఘం, రూ.5000 లను సంఘము గౌరవాధ్య క్షుడు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి అందించినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు గోపాల క్రిష్ణ, సురేంద్రరెడ్డి, హరి మోహన్ తెలిపారు.

## రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు...



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వం తమ** రాజకీయ కక్ష సాధింపులో భాగం గానే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై అక్రమ కేసులు బనా యిస్తోందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ సభ్యులు నిసార్ అహ్మద్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి, దేశ సమగ్రత, నిరుపేద నిర్మూలన కోసం ప్రాణ త్యాగాలు అర్పించిన కుటుంబం పై అ ప్రజాస్వామిక విధానం లో రాజకీయం గా వారిని అణచివేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపులుమాని దేశ ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## వన్ బి, అడంగల్ సకాలంలో రైతులకు అందించాలి...



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: భూముల క్రయ విక్రయాలకు, పంట రుణాలకు అవసరమైన వన్ బి, అడంగల్ లను సాంకేతిక కారణాలు, డీ. సర్వే పేరిట సకాలం లో రైతులకు అందివ్వ కపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించి ఎలా చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తహసీల్దార్ నారాయణస్వామి కోరారు. ప్రస్తుత పంట రుణాల సమయంలో రైతులకు అవసరమైన వన్ బి, అడంగల్ లను సాంకేతిక కారణాల, రీ సర్వే పేరిట అందివ్వడంలో జాప్యం చేస్తున్నారని తద్వారా తమ నష్టపోతున్నట్లు రైతులు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. రైతులు నష్టపోకుండా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి గురిచేస్తామని తాసిల్దార్ నారాయణ స్వామి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల నారాయణస్వామి, తుమ్మల సూరి, బాలకృష్ణ, బాలరాజు, బాల చంద్ర, గాజుల చంద్ర, వెంకట్ నారాయణ, కరుణాకర్, సురేందర్, నందా వెంకటపతి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలం లోని గంగన్న గారి పల్లి కి చెందిన పెద్ద గంగప్ప కుమారుడు ఇటీవల కుమ్మరవాండ్లపల్లి సమీపంలో మర్రిచెట్టుకు బైక్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయాన్ని వైసిపి నాయకులు వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన ఆయన వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సాయంను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నంబుల పూలకుంట మండల సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో టీచర్‌కు చోటు



పరిగి మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం కోనాపురం ప్రాథమిక పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న హెప్సిబా గ్రేస్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నారు ఒకే సమయంలో 1046 మంది కీ బోర్డు ఇన్స్ట్రుమెంట్ ప్లే చేసి ఇన్స్టాలో వీడియోలను కేవలం ఒక గంట సమయంలో అప్లోడ్ చేయడంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో వీరందరికీ చోటు దక్కింది ఈ కార్యక్రమాన్ని అగస్టీన్ దండింగి వేణుగోపాల్ హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారిచే గుర్తింపు పొందినందుకు సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

# కంపెనీల కర్మాగారం చట్టం పటిష్టంగా అమలు చేయాలి

## - కలెక్టర్ టి.ఎస్.చేతన్




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ స్పష్టం చేశారు. బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిఐఈపిసి ) సమావేశం నిర్వహించారు. జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరించాలని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష 21 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫ్యాక్టరీలలో భద్రత ప్రమాణాలను పాటించాలని ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని సూచించారు. అన్ని కంపెనీలు పరిశ్రమల ప్రాంగణంలో 500 లోపల రసాయన నిల్వ ట్యాంకులను నిల్వ చేయాలని పేర్కొన్నారు. కీయా , హ్యుందాయ్ ట్రాన్సిస్ కంపెనీలను వ్యక్తిగతంగా సందర్శించి రసాయన నిల్వ వివరణాత్మక నివేదికను సమర్పించాలని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ను ఆదేశించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రజా సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే



**నంబులపూలకుంట మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అంజన్నప్ప అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ మాట్లాడుతూ సమస్యల పరిష్కార వేదికలు వచ్చిన అర్జీల ను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామాలలో వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందని తెలపడంతో వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవోకు తెలి పారు. అదేవిధంగా గ్రామాలలో స్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని తెలపడంతో తహసి ల్దార్ కు ఆయా గ్రామాలలో స్మశాన వాటిక కు స్థల సేకరణ చేసి సమస్య పరిష్కారం చేయాలని తెలిపారు. గత పాలకుల హయాంలో విసిగిపోయిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. కదిరి-రాయచోటి రహదారిని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే తారు రోడ్డు వేయడం జరిగిందన్నారు. గుంతలు లేని రహదారులు నిర్మించడమే మా నాయకుడు యొక్క ఆశయమని తెలియ జేశారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తామన్నారు. గత 25 సంవత్సరాలుగా కదిరి ప్రాంతానికి సుపరిచితునిగా సేవలు చేసుకుంటూ వస్తున్న అని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నా నని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో అంజనప్ప ,ఎంపీపీ ఈటె రాము, సర్పంచ్ అంజనమ్మ, వివిధ శాఖల అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# పండ్ల తోటలకు ఉపాధి ఊతం..

- ప్రతి పంచాయతీలో ఐదు ఎకరాల లోపు ఉన్న అర్హులైన రైతులను గుర్తించాలి..
- ఈనెల 30వ తేదీలోపు అంచనాలు సిద్ధంగా ఉంచాలి.. - డ్వామా పిడి అన్వర్ భాష...
- హార్టికల్చర్ శాఖ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తాం.. - జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఫిరోజ్ ఖాన్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పం మేరకు అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు మరింత వేగంగా అడుగులు పడుతున్నాయి. 2025-26 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పండ్లతోటల పెంపకం కొరకు అర్హులైన రైతుల ను ఎంపిక చేయాలని కమిషనర్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వారి నుండి ఆదేశాలు వచ్చినట్లు డ్వామా పిడి అన్వర్ భాష తెలిపారు. బుధవారం హార్టికల్చర్ అధికారి, క్లస్టర్ సహాయ పథక సంచాలకులు హార్టికల్చర్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలోని 59 వేల హెక్టార్ల భూ విస్తీర్ణంలో పండ్ల తోటలకు 37వేల హెక్టార్ల భూమి అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. పదివేల ఎకరాలు ఉపాధి హామీ పథకం కింద పండ్లతోట పెంపకం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 30వ తేదీ లోపు గుర్తించి మే మాసంలో అంచనాలు తయారు చేసి సిద్ధంగా ఉండాలని ఉపాధి హామీ సిబ్బంది, హార్టికల్చర్ శాఖ వారికి తెలియజేశారు. ఉపాధి హామీ పథకం కింద పండ్లతోటల పెంపకం ఆసక్తిగల రైతులు తమ పొలంలో 10%ఇ%10 ఫారం పాండు గుంతలు తీయించుకోవడం వల్ల దాదాపు రెండు లక్షల లీటర్లు నిల్వ ఉంటాయని, ఎండాకాలంలో పండ్ల మొక్కలకు ఆ నీరు ఉపయోగపడు తుందన్నారు. డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కొరకు అర్హులైన రైతులను తమ సిబ్బంది ద్వారా ఎంపిక చేసేందుకు సహాయ సహకారాలు అందజేస్తామన్నా రు. అంతేకాక అర్హులైన రైతులకు 17 రకాల పండ్ల మొక్కలు ప్లాంటేషన్ గురించి మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో పేర్కొన్నారు. జిల్లాలోని అందరు క్లస్టర్ సహాయ పథక సంచాలకులు క్లస్టర్ పరిధిలో మీటింగ్ పెట్టుకొని ప్రతి గ్రామపంచాయతీలో అర్హులైన రైతులను ఎంపిక చేసి అంచనాలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.





# రైతులకు డ్రిప్ పరికరాల పంపిణీ



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో శింగనమల నియోజకవర్గ రైతుల కోసం నిర్వహించిన సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గ రైతుల అభివృద్ధి కోసం పాటుపడతా మని తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో పాటు, సూక్ష్మ సేద్యం ప్రాధాన్యతను వివరించారు.డ్రిప్ సేద్య విధానంవల్ల నీటి పొదుపుతో పాటు తక్కువ ఖర్చులో అధిక దిగుబడులు సాధించవ చ్చని తెలియజేశారు.ఇది రైతుల ఆర్థిక స్థితి మెరుగుపర్చేలా సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ,జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్,ఉద్యాన అధికారి శైలజ,ఎంపీడీఓ భాస్కర్ ,టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు, ఎర్నాగప్ప, చెంద్రాయుడు యాదవ్ , అనిల్ కుమార్ యాదవ్, సర్పంచ్ గాండ్ల రమేష్ , సామల మధు, కాయల రమణ యాదవ్ ,శ్రీనాథ్ రెడ్డి,ఆలం నాగార్జున, నియోజకవర్గ రైతులు, నేతలు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మనసున్న ముఖ్యమంత్రికి మాదిగ జాతి కృతజ్ఞతలు

**- ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్**



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన షెడ్యూల్ కుల వర్గీకరణపై మంత్రివర్గ ఉప సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదం తెలపడం హర్షణీయమని, అందుకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మాదిగ, మాదిగ ఉపకులాల పక్షాన మనసున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హిందూపురం మాదిగ, మాదిగ ఉప కులాల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సమాజంలో అత్యంత అణచివేతకు గురైన మాదిగ, మాదిగ ఉప కులాలకు తెలుగుదేశం పార్టీని స్థాపించి, సామాజిక న్యాయం అందించిన అన్న నందమూరి తారక రామారావు ఆశీస్సులతో దళిత కులాలకు న్యాయం జరగాలని, తండ్రి సారధ్యంలో ఎన్నికల మేనిఫెస్టో అవలంబించాలని విస్తృత ప్రచారం చేసిన నందమూరి బాలకృష్ణకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను తూచా తప్పకుండా షెడ్యూల్ వర్గీకరణ చేసి మాదిగలకు పెద్ద మాదిగ అవుతానని ఇచ్చిన మాట నిలుపుకున్న కుటుంబ సారధి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేలును ఆంధ్రప్రదేశ్ మాదిగ, మాదిగ ఉప కులాలు ఎన్నటికీ మరువలేమన్నారు. 'మా బిడ్డల భవిష్యత్తును, మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహానుభావుడు' చంద్రబాబు అన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా సామాజిక న్యాయం, సమసమాజ స్థాపన కోసం శ్రమించిన ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల ప్రతిష్ట నిలిపే విధంగా చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారని, ఇది యావత్ మాదిగ జాతి బిడ్డలందరూ ఎన్నటికీ తెలుగుదేశం పార్టీకి, సీఎం చంద్రబాబుకు రుణపడి ఉండాల్సిన తరుణమన్నారు. ఎస్సీ వర్గీకరణతో విద్య, ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని గంగాధర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయండి..

**-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో రైతులకు సూక్ష్మ కేంద్ర పరికరాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొనడం జరిగింది. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి పలు సమస్యలపై ప్రజలు,రైతులు, ఉద్యమకారులు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ప్రజల నుండి వచ్చిన అనేక అభ్యర్ధనలను స్వయంగా తానే స్వీకరించిన ఎమ్మెల్యే అక్కడికే సంబంధిత శాఖ అధికారులను పిలిపించి ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందిస్తూ, అధికారులతో సమన్వయం జరిపిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రజా ప్రతినిధిగా తన కర్తవ్యాన్ని మరోసారి నెరవేర్చారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని, ప్రతి విన్నపాన్ని శ్రద్ధగా పరిగణించాలని అధికారులకు స్పష్టంగా సూచించారు.

ప్రజల విన్నపాలు నిర్లక్ష్యం కాకుండా ఉండాలని సేవలో నిష్ఠే నా ధ్యేయం అనే దృఢ సంకల్పంతో ఆమె ముందడుగు వేస్తున్నట్లు తెలియజేశారు.

నార్పల మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్య ఏదైనా వాటి



పరిష్కారమే ధ్యేయంగా నార్పల మండల అధికారులు ప్రతి ఒక్కరు పని చేయాలని శింగనమల అధికారులకు సూచించారు.సమస్య ఏదైనా వాటి పరిష్కారమే ధ్యేయంగా అధికారులు ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు.ప్రజా రైతు సమస్యలు వెంట వెంటనే పరిష్కరించి ఫిర్యాదు దారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అంబేద్కర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్న విజయసాయి కుమార్





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** న్యూ ఢిల్లీ కి చెందినా భారత ప్రభుత్వ గుర్తింపు సంస్థ సహారా ఛారిటబుల్ ట్రస్ట్ మరియు పారడైస్ వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు జాతీయ స్థాయిలో అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని న్యూ ఢిల్లీ లోని ఆంధ్ర భవన్ లో వివిధ రాష్ట్రాలకు చెందినా వివిధ రంగాలలో సేవలందించిన డా.బి.ఆర్ అంబేద్కర్ అతుల్య అవార్డు 2025 కు అనంతపురం జిల్లాకు చెందినా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ను ఎంపిక చేసారు. వ్యక్తి గత కారణాల వలన ఈ అవార్డు ను విజయసాయి కుమార్ ఢిల్లీ లో అందుకోలేనందు వలన అవార్డు ను కొరియర్ ద్వార పంపగా లిఈ రోజు అనంతపురం అర్బన్ ఎం.ఎల్.ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్య,వివిధ రంగాలలో వృత్తి శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలను అందించి వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా చేయడంతో పాటు మహిళలను సంగటిత పరచి వారిని సామాజికంగా ఆర్థికంగా నిలబడేందుకు సాయి ట్రస్ట్ చేసిన సేవలు అమోఘం అని అంతే కాకుండా ప్రతి నిత్యం వేలాది మందికి ఆకలి తీరుస్తూ వందలాది మందికి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్న సాయి ట్రస్ట్ కు భవిష్యత్తులో మరిన్ని అవార్డ్స్ రావాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం అయన వ్యక్తిగతంగా శాలువా కప్పి బోకే ను అందించి అభినందించారు. ఇదే క్రమం లోనే మడకశిర ఎం.ఎల్.ఏ మరియు టి.టి.డి బోర్డు సభ్యులు ఎం.ఎస్. రాజు కూడా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ను అభినందించిలి ఇదే స్పూర్తి తో సాయి ట్రస్ట్ సేవ కార్యక్రమాలు ఇలాగె కొనసాగించాలని సూచించారు.

## టిడిపి వైస్ఎంపీపీ మృతి

**పరిగి మేజర్ న్యూస్:**పరిగి మండల కేంద్రంలోని పరిగి గ్రామం నందు మంగళవారం రాత్రి మాజీ వైస్ ఎంపీపీ వడ్డే చౌడప్ప గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న కూటమి ప్రభుత్వం నాయకులు హిందూపురం ఎంపీ పార్థసారథి . పెద్దిరెడ్డిపల్లి సొమ్మప్ప మాజీ జడ్పీటీసీ సూర్య నారాయణ హనుమయ్య చేరుకుని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ చౌడప్ప భౌతికకాయానికి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిని ఢీకొన్న ద్విచక్ర వాహనం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** నగరంలోని జిల్లా కలెక్టరేట్ వద్ద నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నగరానికి చెందిన రాజకుల్లాయి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక భారత్ పెట్రోల్ బంక్ లో పంపు మెన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి తన విధులను ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి..



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం మరుట్ల 3 వ కాలనీ గ్రామానికి చెందిన, పెండ్లి కుమార్తె, స్రవంతి, పెండ్లి కుమారుడునల్లబోతుల ధనుం జయ వీరి వివాహానికి హాజరై నూతన వధూ వరుల ను ఆశీర్వదించిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డిఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సిపి వీరన్న, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు,సత్యనారాయణ,నాగరాజు, నీలకంఠ రెడ్డి, బిరే శ్రీనివాసులు,నరసింహులు తదితరులు వివాహంలో పాల్గొన్నారు..

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**శింగనమల,మేజర్ న్యూస్ :**శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన శివలక్ష్మి నాలుగు సంవత్సరాలు చిన్నారికి వేడివంట నూనె మీద పడి గాయాలవగా విషయం తెలుసుకున్న నాగులగుడ్డం వెంకటరమణ వైద్య ఖర్చుల కోసం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కృష్ణారెడ్డి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుకి గాయాలైన విషయం తెలుసుకున్న వారి ఇంటి దగ్గరికి వెళ్లి వైద్య ఖర్చుల కోసం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, పవన్, సతీష్,మునీంద్ర,నాగరాజు,వన్నూరప్ప,మల్లి,నాగముని,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత ఉపాధి శిక్షణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మే నెల లో అభయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనంతపురం లోని అవొపా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్థికంగా వెనుకబడిన మహిళల స్వయం ఉపాధి నిమిత్తము ఉపయోగ పడు కోర్సులు లకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు అవొపాఎడ్యుకేషన్ సొసైటీఅధ్యక్షుడు, జయంతి శ్రీనివాసులు శెట్టి, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులకు 30 నుండి 40 మంది వరకు 18 సంవత్సరాల నుండి వరకు 35 సంవత్సరాల ఉన్నవారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ తదితర శిక్షణా తరగతులు నిర్వహించ బడతాయి అన్నారు. శిక్షణ 30 రోజులు పాటు వసతి అభయ ఫౌండేషన్ ఏర్పాటు చేస్తారు. కొన్ని శిక్షణ తరగతులు ఆర్య వైశ్యలకు మాత్రమే వైశ్య హాస్టల్ లోని అవోపా కార్యాలయంలో జరుగుతాయి.ఈ సదవకాశం అనంతపురము నగరము లో నివసించు ఆర్థికంగా వెనుకబడిన మహిళలు ఉపయోగించుకోగలరు. మరిన్ని వివరాల కోసం నెంబర్ 9490727460, 9182472138 సంప్రదించాలన్నారు.

## చెట్టుకొమ్మ విరిగి పలువురికి గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు లో ఉన్న చెన్నకేశవ ఆలయం వద్ద చెట్టు కొమ్మ విరిగిపడి పలువురికి గాయాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పైప్ లైన్ పనులలో సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా కనీసం ఎలాంటి జాగ్రత్త ప్రమాణాలను పాటించకుండా పైప్ లైన్ కోసం చెట్టు కొమ్మను తొలగిస్తుండగా ఒక్కసారిగా చెట్టుకొమ్మ విరిగిపడి నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సాదిక, కాశీ విశ్వనాథ్, అమర్నాథ్ తో పాటు మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ స్మృతి వనం ప్రైవేటీకరణ చేస్తే ఉపేక్షించబోము

### – జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహామూర్తి



మడకశిర, మేజర్ న్యూస్: విజయవాడ లోని స్వరాజ్ మైదానంలో ఉన్న ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ను సీఎం చంద్రబాబునాయుడు ప్రైవేట్ పర్వం చేయాలనే ఆలోచన విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా విజయవాడ లో ఉన్న స్వరాజ్ మైదానంలో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తూ, శృతి వనం గా (స్టాచి ఆఫ్ సోషల్ జస్టిస్) ఏర్పాటు చేసి దళితుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం స్మృతి వనాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సింది పోయి అక్కడ వాణిజ్య వ్యాపార కేంద్రంగా ఏర్పాటు చేస్తామనే ఆలోచన పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. . సీఎం చంద్రబాబు నాయుడుకు దళితులపై ప్రేమ ఉంటే ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకొని అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఆలోచనలో మార్పు లేకపోతే చంద్రబాబు నాయుడు దళిత ద్రోహిగా మిగిలిపోతారన్నారు. స్మృతి వనాన్ని ప్రవేట్ పర్వం చేసినట్లయితే సీఎం చంద్రబాబు నాయుడుని దళితవాడలో కి రాకుండా అడ్డుకుంటామన్నారు. అంబేద్కర్ స్మృతి వనం ప్రైవేటీకరణ జరగకుండా గ్రామస్థాయి నుంచి ఆందోళన చేపట్టి, అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నామని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి తెలిపారు.

## ఉద్యోగ సంఘం నేత సూర్యనారాయణపై అసత్య ఆరోపణలు తగదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేత కె.ఆర్ సూర్యనారాయణ పై సంఘం నుండి బహిష్కరణకు గురైన శ్రీకాంత్ రాజు, ఆస్కార్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి గోపికృష్ణ, బి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం సంఘం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కె ఆర్ సూర్య నారాయణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల సమస్య లపై పోరాడుతూ, జీతాలు చెల్లింపు చట్టబద్ధం చేయాలని, పి ఆర్ సి బకాయిలు చెల్లించాలని, ఉద్యోగుల ఆర్థిక ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని అనేగా పోరాటం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం సూర్యనారాయణ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తే అ కేసు నుండి పూర్తిగా క్లీన్ చీట్ తో బయటపడ్డారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఉద్యోగుల సమస్యలపై సమావేశాలు నిర్వహించి ప్రజలకు, పార్టీలకు తెలియజేసిన నాయకుడు సూర్యనారాయణ అన్నారు. ఎవరైనా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గంగా ప్రకటించుకున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సాంబశివమ్మ ,నగర అధ్యక్షులు షేక్ రఫీ, వినోద్ తిమ్మరాజ ,ఉపాధ్యక్షులు నాగేశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు నాగరాజు, ఈశ్వరయ్య, శింగనమల అధ్యక్షులు శ్రీరాములు, గ్రామ సచివాలయం ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మాయ వేగనిరోధకం



తాడిమరి ,మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎన్ఆర్జిఎస్ కార్యాలయం ,ఐకెపి మండల కార్యాలయం, గ్రామ సచివాలయం, భారతీయ స్టేట్ బ్యాంక్, గుంత బడి ,తదితర వాటికి వెళ్లే ప్రధాన రహదారి మలుపు నందు ఒక కనిపించని మాయ వేగనిరోధకం స్పీడ్ బ్రేకర్ వల్ల పాదాచారులు ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్పీడ్ బ్రేకర్ ఎలా అంటే దూరమునకు కనిపించకుండా పూర్తి స్పీడ్ బ్రేకర్ దగ్గరకు వచ్చేంతవరకు కనిపించని పరిస్థితి, దీనివల్ల అటు ఇటు వెళ్లే వాహనదారులు హఠాత్తుగా సడన్ బ్రేక్ వేసి కింద పడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రతి నిత్యం పలువురు వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు అయితే అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్ కనపడే విధంగా రంగులు వేసి ప్రయాణికులకు హెచ్చరిక లాంటిది తెలియజేసే విధంగా ఒక ప్రదర్శన బోర్డు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

## పశువుల నీటితొట్టె నిర్మాణానికి భూమిపూజ

తాడమర్రి ,మేజర్ న్యూస్ : మండలంలోని నిడిగల్లు గ్రామంలో బుధవారం నాడు ఉపాధి హామీ పథకం ద్వారా వేసవిని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం పశువులు గొర్రెలు మేకలు త్రాగునీరు కోసం నీటి తొట్టెలకు నిడిగల్లు సర్పంచ్ ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో



కాకర్ల చంద్రశేఖర్ ఉపాధి హామీ ఎపిఓ అనిల్ కుమార్ రెడ్డి ఈసి సాయి కృష్ణ టి ఏ సుధీర్ అనురాధ యఫ్ ఏ నరేష్ తదితరులు పాల్గొన్నారు .

## మూఢ నమ్మకాల నిర్మూలనకు కందుకూరి వీరేశలింగం విశేష కృషి

### – రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆనాటి సమాజాన్ని పట్టి పీడించిన మూఢనమ్మకాల నిర్మూలనకు మొట్టమొదటిసారిగా కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం గారేనని ఎస్కేయూ విశ్రాంత ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కందుకూరి వీరేశలింగం 177వ జయంతి సందర్భంగా జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో కందుకూరి వీరేశలింగం జీవితం–స్ఫూర్తి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కొంతమంది మహానుభావులను గుర్తు చేసుకుంటే వారు చెప్పిన మాటలు గుర్తు కొస్తాయని, ఆ రకంగా వీరేశలింగం పంతులు చెప్పిన చిరిగిన చొక్కా అయినా వేసుకో ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న మాట నాకు గుర్తుకొచ్చిందని ఆయన అన్నారు. పంతులు గొప్ప మానవతావాదని చాందసవాదం నిర్మూలించబడాలంటే బాలికలు చదువుకోవాలని చెప్పడమే కాక దానిని ఆచరణలో పెట్టిన గొప్ప వ్యక్తి అని సమతా జిల్లా కన్వీనర్ డాక్టర్ పి.ప్రసూన తెలియజేశారు. గాంగే నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక,జెవివి రాష్ట్ర ఎడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్,సీనియర్ నాయకులు రోగప్ప, నగర కమిటీ సభ్యులు రామిరెడ్డి,ముత్యాలు, ప్రసాద్ రెడ్డి, తిరుపాలు, ప్రసాద్, లక్ష్మీనారాయణ షాజహాన్,మారెన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో

## పోలీస్ అధికారుల నిర్లక్ష్యం తగదు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ ప్రజలు తమకు జరిగిన అన్యాయంపై పోలీస్ స్టేషన్లోకి వెళితే అక్కడ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సరైన న్యాయం జరగడం లేదని అనంతపురం డిఐజికు జిల్లా దళిత సంఘాల నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, మాదిగ విద్యార్థి సంఘము నాగేష్,కేపీ నారాయణ స్వామి, గురుగుంట్ల పెద్దన్న, బండారు కుళ్లాయప్ప, రామాంజినేయులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు అగ్రవర్ణాల చేతిలో పీడనానికి గురి అవుతూ, సంబందించిన స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేస్తే సదరు స్టేషన్ కొందరు అధికారులు నీరెత్తినట్టు ప్రవర్తిస్తూ, అగ్రవర్ణాల కు ఒత్తాసు పలికేలా వ్యవహరిస్తున్నారన్నారు. సుప్రీం కోర్ట్ ప్రకారం కేసును రిజిస్టర్ చేసిన తరువాత సంబంధిత నిందితులను పిలిపించి విచారణ చేయాలనీ ఆదేశిస్తే అత్యున్నత న్యాయస్థానం చెప్పిన విషయాన్ని పట్టించుకోకుండా కొందరు పోలీసులు చెప్పిందే వేదం అన్నట్టు స్టేషన్ ఆఫీసర్స్ వ్యవహరిస్తున్నారన్నారు. చియ్యేడు గ్రామం అనంతపురం రూరల్ మండలం లోని దళిత రైతు బూడిద నాగేంద్ర మామిడి తోటను గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టడం జరిగిందని,ఈ విషయం పై ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్ లో దళిత రైతు నాగేంద్ర అగ్రవర్ణ వ్యక్తులు పైన అనుమానం వ్యక్తం చేసి కేసు పెట్టారని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి విచారణ లేకుండా కనీసం నిందితులను స్టేషన్ కి పిలవకుండా సీఐ, ఎస్సైలు కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణమే బాధితులు న్యాయం చేయక పోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### – ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపికృష్ణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పక్క రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై అనంతపురం నగరంలో నిన్న నిర్వహించిన సమావేశంలో అవాకులు చవాకులు పేలడంపై అనంతపురం జిల్లా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలోని జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ పై శ్రీకాంత్ రాజు ఆస్కార రావులు మాట్లాడిన తీరు తీవ్ర ఇబ్బందికరమని వారు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని అధిగమించి ఎలాంటి మచ్చలేని నాయకుడిగా కె ఆర్ సూర్యనారాయణ ఎదిగారని అది చూసి ఓర్వలేనితనంతోనే ఇలాంటి ఇష్టానుసారమైన మాటలతో వ్యవహరించడం సబబు కాదని వారికి హితవు పలికారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం లావాదేవీలలో అనేక అక్రమాలకు పాల్పడి లెటర్ హెడ్ పై అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన విషయాలను ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల సమస్యల గురించి గత ప్రభుత్వ హయాం నుంచి ప్రస్తుతం ఉద్యోగులకు రావాల్సిన అనేక ఇన్సెంటివ్ లను అందించేందుకు ఎంతో కృషి చేస్తున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఇస్టాను సారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షుడు వేణుగోపాల్, మహిళ అధ్యక్షురాలు సాంబశివమ్మ, నగర అధ్యక్షులు షేక్ రఫీ, వినోద్, తిమ్మరాజు, ఉపాధ్యక్షులు నాగేశ్వరయ్య, జిల్లా కార్యదర్శిలు నాగరాజు, ఈశ్వరయ్య, శ్రీరాములు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని మరుట్ల మూడవ కాలనీ గ్రామానికి చెందిన బిజెపి యువ మోర్చా జిల్లా నాయకుడు ధనుంజయులు వివాహం పెన్నహోబలం లక్ష్మీ నరసింహ దేవాలయం ప్రాంగణంలోని టీటీడీ కల్యాణ మండపం నందు ధనంజయ వివాహానికి హాజరు కావడం జరిగింది, అదే గ్రామానికి చెందిన పెళ్లి కుమార్తె స్రవంతి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కరుట్లపల్లి మల్లోబులు, ఉరవకొండ మండల మాజీ అధ్యక్షులు వన్నప్ప, కూడేరు బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు, బిజెపి కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మల్లోబులు, మండల అధ్యక్షుడు, జిల్లా నాయకులు రవి,మల్లికార్జున. మహేంద్ర, సురాజ్ తదితరులు బిజెపి నాయకులు వివాహ శుభకార్యం లో పాల్గొని నూతన దంపుతులను ఆశీర్వదించారు...



## పోషణ పక్వాడపై అంగన్వాడీలకు శిక్షణ

అగళి మేజర్ న్యూస్: పోషణ పక్వాడ పై అంగన్వాడీ లకు బుధవారం మండలంలోని ఎచ్ డి హళ్లి గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పీటీసీ ఉమేష్, సీడీపీఓ నాగమల్లేశ్వరి,సూపెర్వైసర్ లీలావతి ఎంపీటీసీ జయమ్మ సురేష్ ఆధ్వర్యంలో పోషకా హార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం నుంచి జరిగే కార్యక్రమాలు పిల్లలకు 1000 రోజుల సంరక్షణ.పిల్లలలో పెరుగుదల లోపాలను గుర్తించడం.డాక్టర్ సలహామేరకు (ఎన్ ఆర్ సి ) న్యూట్రిషన్ రెహబిషన్ సెంటర్.కు రేపర్ చేసే పద్ధతి పై లబ్ధిదారులకు వివరించడం జరిగిందన్నారు. పౌష్టికహారం, పరిశుభ్రత,ఆహారం తయారీ, ఉపయోగించు పద్ధతుల పై అవగాహన కలిపించారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు చేసుకునేలా చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ఎంపీటీసీ జయమ్మ సురేష్, సూపర్వైజర్ లీలావతి ఎమ్. ఎల్ హెచ్ పి. హేమ అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం : ఏవో

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వ్యవసాయ యాంత్రీ కరణలో భాగంగా ప్రభుత్వం సబ్సిడీ ధరలపై అందించే పరికరాల కోసం ఆసక్తి కలిగిన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహా తెలిపారు. వ్యవసాయ ట్రాక్టర్ ల యాంత్రీకరణ పరికరాలు, డ్రిప్పులు 40 శాతం సబ్సిడీపై అందివ్వడం జరుగు తుందని, ఆసక్తి కలిగిన రైతులు తమ వివరాలను స్థానిక వ్యవసాయ కేంద్రాల లో నమోదు చేసుకోవాలని కోరారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా చేపడుతున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం సోముల దొడ్డి గ్రామంలో ఉన్న ఐఎంఎల్ డిపో కార్మికులతో బుక్ లెట్లను సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి రామాంజనేయులు ఆవిష్కరించి మాట్లాడారు. పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులకు రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అణచి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎంఎల్ డిపో యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపాలు, డిపో మేస్త్రి నాగార్జున, మోహన్ రెడ్డిలలో మోహన్ బాబు,నల్లప్ప,పెద్దన్న , హమాలీలు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రాయదుర్గం, మేజర్ న్యూస్:పట్టణంలోని 7వ వార్డులో రూ.13.3 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాని కి మున్సిపల్ చేర్మర్న న్ పొరాళు శిల్ప, మాజీ మున్సిపల్ చేర్ పర్సన్ ముదిగ ల్లు జ్యోతి, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ టంకశాల హనుమంతు, బండి భారతి, పొరాళు పురుషోత్తం బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంక్షేమం తో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో దుర్గం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయదుర్గం మున్సిపాల్టీ అభివృద్ధి కోసం రూ.3 కోట్ల నిధులు మం జూరు చేశారన్నారు. అందులో భాగంగానే సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అలాగే డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్ శివపుత్ర, కో ఆప్షన్ సభ్యులు నజీర్, పొరాళు శివ, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈలు నరసింహులు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా వైయస్సార్సీపి నిలవడం గర్వకారణం

## - వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వైఎస్సార్ సీపీ

## - ముస్లింలకు అన్ని విధాలుగా వైయస్ఆర్సీపీ అండగా నిలుస్తోంది



**అనంతపురం క్రైం మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మరోసారి రుజువైందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కు ఉభయ సభలు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ముస్లింలకు అండగా నిలిచేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలోని ముస్లింలు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు అండగా నిలుస్తామని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన నేపథ్యంలో ఇటు లోక్ సభ, అటు రాజ్యసభలో ముస్లింల గురించి ఆలోచించకుండా ఉభయ సభలలోను బిల్లుకు మద్దతుగా టిడిపి జనసేన కూటమి ఎంపీలు ఓటు వేసి ముస్లింలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దేశంలో యావత్ ముస్లిం ప్రపంచానికి ఈ బిల్లు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని పక్కన పెట్టి కేవలం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకే వారు వ్యవహరించిన తీరు తీవ్ర విచారకరమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని చెప్పిన చంద్రబాబు అండ్ కో సభ్యులు కనీసం ప్రస్తుతం రాష్ట్రంలోని ముస్లింలకు భరోసా కల్పించలేని దౌర్భాగ్యమైన పరిస్థితిలో నెలకొన్నారు. వారికి అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేతిలో వారు కీలుబొమ్మగా మారారని ధ్వజమెత్తారు. కనీసం రాష్ట్రంలో ఈ బిల్లును అమలు చేయమని ధైర్యంగా చెప్పలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వ నేతలు ఉండడం చాలా విచారకరమని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింల పక్షపాతిగా వ్యవహరిస్తూ ముస్లింల కోసం ఏ స్థాయికైనా వెళుతుందని తెలిపే దుకు ఈ వ్యవహారం ప్రధాన నిదర్శనమని తెలియజేశారు.

## సీఎంను కలిసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వ కంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణ కలిశారు. సమయంలో ముఖ్య మంత్రి ని కలిసి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం , ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య వేదిక సమావేశ వివరాలను తెలియచేశారు.. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జూన్ నెల మొదటివారంలో జరుగనున్న దృష్ట్యా వారిని కౌన్సిల్ సమావేశాలకు ఆహ్వానించారు.. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని తెలియచేస్తున్నాము .

## రహదారి సమస్య పరిష్కారం



తనకల్లు, మేజర్ న్యూస్: : మండలం లోని బొంతల పల్లి గ్రామంలో ఎస్సీ, ఇతర సామాజిక వర్గా ల వారికి చెందిన పశు వులకు దారి, వ్యవసాయ పనులు చేసుకునేందుకు దారి విషయంలో గొడవలు ఉంచుకొని కొన్ని సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమే బుధవారం తాసిల్దార్ శోభ సువర్ణమ్మ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఆరుద్ర శ్రీనివాస్ గ్రామానికి చేరుకొని సమస్యకు పరిష్కారం చూపారు. కార్యక్రమంలో గ్రామస్తుల తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని ఎంపీకు వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని నగరంలోని సంగమేష్ సర్కిల్లో ఏర్పాటు చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. రామచంద్ర, రిజర్వేషన్ల పరిరక్షణ సంఘం యువత రాష్ట్ర అధ్యక్షులు జీవీ ఉజ్వల్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో సంగమేష్ సర్కిల్లో ఉన్న పూలే విగ్రహాన్ని రోడ్డు నిర్మాణంలో భాగంగా తొలగించారని, ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పూర్తయిందని , తిరిగి పూలే విగ్రహాన్ని ప్రతిష్టించి, పూలే సర్కిల్ గా నామకరణం చేయాలని వారు ఎంపీను కోరారు.

# ఆ ముగ్గురిని పార్టీ నుండి తొలగించాం

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు




రాయదుర్గం, మేజర్ న్యూస్: బహెన్ మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, అలాంటి పార్టీలో క్రమశిక్షణ లేకుండా వ్యవహరించడంతో ముగ్గురు వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేసినా, పార్టీలో ఉన్నట్లు కొంతమంది ప్రకటించుకోవడం సరికాదని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు తెలిపారు. స్థానిక బీఎస్పీ కార్యాలయంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుళాయప్ప, అనంతపురం నియోజకవర్గ అధ్యక్షులు హరిప్రసాద్ లతో కలిసి ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. నా కంటే ముందు ఉన్న జిల్లా అధ్యక్షులు రాయదుర్గం నియోజకవర్గ పార్టీ కమిటీలలో మార్పులు చేర్పులు చేశారని తెలిపారు. అయితే గతంలో పనిచేసిన వారు మేము బహుజన సమాజ్ పార్టీ అని చెప్పుకోవడం సరికాదన్నారు. ఉలుగప్ప అనే వ్యక్తిని ఎన్నికల ముందే పార్టీ నుండి తొలగించినట్లు, ఈ మధ్యకాలంలో జానకి రాముడు, రామాంజినేయులు అనే వ్యక్తులను కూడా పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయినా వారు మాత్రం మేము బీఎస్పీ పార్టీలోనే ఉన్నట్లు చెలామణి అవుతూ , సోషియల్ మీడియాలో చెప్పుకోవడం మా దృష్టికి వచ్చిందన్నారు. వారు ముగ్గురు బీఎస్పీ లో లేరని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే రాయదుర్గం నియోజకవర్గంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ కో ఆర్డినేటర్ . రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ చిందనూరు నాగరాజు నేతృత్వంలో బహుజన్ సమాజ్ పార్టీ చురుగ్గా ఉందన్నారు. ఆయన నేతృత్వంలోనే రాయదుర్గంలో కొత్త కమిటీలను కూడా వేయడం జరిగిందన్నారు. పార్టీ నుండి సస్పెండ్ కాబడిన వారు తమ పద్ధతి మార్చుకోక పోతే , పార్టీని బద్నాం చేయాలని చూస్తే సహించేది లేదని , పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కన్వీనర్ క్రిష్ణ, కోశాధికారి గంగాధర్, కణేకల్లు మండల అధ్యక్షులు మల్లికార్జునతో పాటు బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.